7674

Reg No. M

ఆంధ్రసర్వస్వము

సచిత్ర మాసపత్రిక


An Illustrated Monthly Telugu-Magazine Published, To Depict Andhra Genius.

విషయసూచిక

Original Articles On Social Political Economic Religious And Literary Topics And Fine Arts Of Andhradesa Will Be Paid

Reg No. M·

సాంవత్సర చందా 3-0-0



సంపాదకుఁడు

పడిది వేంకటరావు

౧ వ సంపుటము	రాజమహేంద్రవరము జనవరి ౧౯౨౩	౧ వ సంచిక

ఉపక్రమణిక

శ్లో॥ విఘ్నధ్వాంతనివారణైకతరణి ర్విఘ్నాటవీహవ్యవా
డ్విఘ్నవ్యాళకులావమర్దగరుడో విఘ్నేభపంచాననః।
విఘ్నోత్తుంగగిరిప్రభేదనపవి ర్విఘ్నాబ్ధికుంభోద్భవో
విఘ్నాఘౌఘఘనప్రచండపవనో విఘ్నేశ్వరః పాతు నః॥

శ్లో॥ శారదా శారదాంభోజవదనా వదనాంబుజే।
సర్వదా సర్వదాస్మాకం సన్నిధిం సన్నిధిం క్రియాత్॥

మ॥ "మహిమున్ వాగనుశాసనుండు సృజియింపం గుండలీంద్రుండు ద
న్మహనీయస్థితి మూలమై నిలువ, శ్రీనాథుండు ప్రోవన్ మహా
మహులై సోముఁడు భాస్కరుండు వెలయింపన్, సొంపు వాటించు నీ
బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁ దత్ప్రాగల్భ్య మూహించెదన్"

"రామరాజభూషణుఁడు"

ఆంధ్రులారా!

భారతదేశచరిత్రమునందు ఆంధ్రులు చూపిన సామర్థ్యము అద్వితీయము. అదంతయు ముఖ్యముగా నిత్యసత్యమైన నిదర్శనమై యున్నది. ఆంధ్రులలో పండితులు, కవులు, గాయకులు, శిల్పులు, రాజనీతివిశారదులు, వారు లేని నేల యందెందును గలదు. వారిని [illegible] భారతము మరది.

ఔచిత్యాంశసాటమందియు ఆంధ్రులయందు అనేకము జాలిగనే యున్నారు. గోల్కొండనాటువరకును దంబరమే కాని సింహావలోకనము మాత్రము లేదు. ఒక మూల ఆంధ్రోద్యమము. ఇంకొక మూల గ్రంథాలయోద్యమము. వేరొక మూల స్వరాజ్యోద్యమము. రాష్ట్రీయసభలను సమావేశము చేయుటకు తొలుకొలుత మొదలిడినది ఆంధ్రులే. గ్రంథాలయోద్యమములో బ

చోడరాజ్యము తరువాత ఆంధ్రదేశమును చెప్పవలసి యున్నది. స్వరాజ్యోద్యమములో నిక చెప్పవలసిన దేమున్నది. కేవలము ఆంధ్రరాష్ట్రోద్యమమే ఆలపించిరి గానివది. ఆంధ్రవాఙ్మయము మొక్క అంటుమామిడిపండు. ఉత్పత్తిస్థాన కర్ణాటమైనను, దాని మాధుర్యమును ఘనతయు నిరుపమానములు. కావుననే త్యాగరాజు ఇతరభాషలయందుఁ జూపి సంగీత సాహిత్యముండియు ఆంధ్రముననే తన కృతులను రచించెను.

ప్రస్తుతము సంకుచితమయ్యె ఆంధ్రపరిశోధనము నైనండి పోవుచుండెనని అనాడు లక్ష్మణరావు చిత్రాడయందు నడిచిన నదు ప్రూనక పోవునే? రుధిరోద్గారి అళియరామరాయని, సదాశివరాయని కూడ తన పాపపుంబొట్టను బెట్టుకొనినది. రక్తాక్షి కడు దర్పవనుండెగనే తన తీక్ష్ణదృష్టులచే నిరుపమ్యర భస్మము సేసినది.

తక్కిన ఉద్యమముల మాట యెట్లుండినను ఆంధ్రదేశమున పత్రికాప్రకటనోద్యమము మాత్ర మంత తృప్తికరముగ లేదు. దీనికి కారణం బూహ్యంబు. ప్రజాపోషణమును ముద్రణసౌకర్యములును కొంతవరకు కారణభూతము లని మా మతము.

ఇవన్నియు పర్యాలోచించి మా మిత్రులుఁ ప్రబుద్ధాంధ్రపత్రికాసంపాదకులు, పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి ప్రోత్సాహమువలన కుతూహలాయత్తచిత్తులమై యీమహాకార్యమునకుఁ గడంగితిమి. దీనిని పోషించుభారము ఆంధ్రవిద్వన్మహామండలిపై యున్నది.

మా రాజమహేంద్రవరము రాజరాజనరేంద్రుని కాలమునుండి కూడ విద్యాపీఠమై యొప్పుచున్నది. విజయనగరము కాశీపురము లోనగు పట్టణములలో వలె పండితమండలిని పోషించుటకు ఈకాలమున ప్రభువులు లేకుండినను పదిమంది ప్రభువులపెట్టు గౌరవము కలదు. గోదావరి ప్రవహించు తావు లన్నియు వాణీస్థానములై విరాజిల్లుచుండ రాజమహేంద్రవరము విద్యాస్థాన మగుటలో నక్కజ మేమి? వాసుదేవశాస్త్రి రత్నకవి, వ్యాసమూర్తిశాస్త్రి, శివశంకరకవి, వీరేశలింగము ఈపురముననే తమ జీవితముల గడపిరి. పసుమర్తి వేంకటరామశాస్త్రి కవిరాజు కృష్ణమూర్తిశాస్త్రి సింహాద్రి ఈపురము నలంకరించి పన్నెండు వాసియా దెచ్చుచున్నవారు.

ఇదియొక మాట. భారతభూమి పుణ్యవశమున గాంధీమహాత్మునకు స్వస్థలముగ నున్నది. త్యాగలో జయములనుండి విముక్తుల చేయఁబడు ననుటకు సూచనలు గాన్పించుచున్నవి.

అనేకులు అనేకవిధముల పరిశోధనము చేసి మన పూర్వుల ప్రతిభను ప్రకాశపఱచుచున్నారు. వారు చేపట్టిన కార్యమునకు ఈమా ఆంధ్రసర్వస్వము చాల తోడ్పడగలదు. ఈసంచికకు వ్యాసములను బంపిన వారికి మాకృతజ్ఞతాపూర్వకవందనములు. ముందు కూడ ఆంధ్రదేశాభ్యుదయము లగు విషయములను గూర్చిన వ్యాసములను దయచేసి వ్రాసి పంపి పత్రికను పోషింపఁ గోరెదను.

ఇట్లు,
పత్రికాపతి

పత్రికా ప్రకటనోద్దేశములు

ఉ॥ మానవు నంహరించి యొక మానవు గర్వమణంచి యెన్నికా
మానవు రాజుఁజేసి తగ మానవతనూజుని కాత్మబంధునై,
మామకుఁగన్నులిచ్చి నవమన్మథునిం జేసి దాన మామమై
మామకు మామమైన పరమాత్మ్యము మాకుఁ బ్రసన్న దయ్యెడున్.

కొక్కొండ. వెంకటరత్నకవి.

పాఠకమహాశయులారా ;

శ్రీ మదఖిలాండకోటిబ్రహ్మాండనాయకం బైన చరాచరాత్మకం బగు నీప్రపంచమందలి అనంతజీవరాశులలో మానవుఁ డగ్రస్థానము వహించుచున్నాఁడు. పూర్వజన్మసుకృత ముండినఁ గాని "దుర్లభం మానసం జన్మ" మన్నట్లు నటుల మానవజన్మ కలుగుట దుర్లభము. క్రిమికీటకాదులు మొదలు యేటువంటి పశువులకును మానవునకును ఎంతయోవ్యత్యాసము గాన్పించుచున్నది.

శ్లో॥ ఆహారనిద్రాభయమైథునాః।
సామాన్య మేతత్పశుమానవానాం।
జ్ఞానం నరాణా మధికో విశేషః॥
జ్ఞానేన హీనాః పశుభి స్సమానాః॥

అనునట్లు ఆహారము, నిద్ర, భయము, మైథునము, పశువులకును మానవులకును సమానమే గాని జ్ఞాన మనునది మానవున కధిక మనియును జ్ఞానశూన్యుఁ డగు వాఁడు పశుసమానుఁ డనియును దెలియ వచ్చుచున్నది. భగవంతునిచేఁ బ్రత్యేకముగా నొక నరునకే ప్రసాదింపఁబడిన జ్ఞానమును సార్థకము చేసికొనరాని మనుజుఁడు పశుప్రాయుఁడన్న అర్థముఁ డనియే మామతము

ఆజ్ఞానము ప్రజ్ఞానము, విజ్ఞానము అని ద్వివిధము. అందు మొదటిది కేవల మాధ్యాత్మిక మైనది; భౌతిక మైనది తరువాతిది. ఒకటి ఆముష్మికము. రెండవది ఐహికము. అందు రెండవదానిని గూర్చియే కాని తొలిదానిఁ గూర్చి చర్చించుట పాశ్చాత్యుల పని కాదు. మనకు రెండును గావలసినవే యగుచున్నవి. తినవలె రెండవదాని సాధారము చేసికొని మొదటిదాని నందుమన్నాఁగము.

"ఓం" కారము ప్రజ్ఞానబ్రహ్మ మనఁబడును. ఈ "ఓం" కారమే ముక్తికాంతను మనోవిభుఁ డైన అద్వైతబ్రహ్మ మను యేకాంతము అదే రహస్యము తనను తాను తెలిసికొనినవాఁడే ప్రజ్ఞాని. జీవాత్మకును పరమాత్మకును గల సంబంధమును తెలిసికొనుటయే తనను తాను తెలిసికొనుట.

చరిత్ర విజ్ఞానబ్రహ్మ మనఁ దగును. దీనిని గూర్చియైనను దెలుపునదియే చరిత్రము. ఈనాటకమునకు సూత్రధారుఁడు మానవుఁడు. మానవజీవితముపై విజ్ఞానప్రపంచ మాధారపడి తిరుగుచున్నది. కావున చరిత్ర పఠన మే మానవవిజ్ఞానాభివృద్ధి కవశ్యకర్తవ్యము. మానవునకు మానవజాతిచరిత్రమును గూర్చి తెలిసికొనుటకన్న మిన్న యగు కుతూహల మెట్టి? అంతకన్న సంతుష్టి యెక్కడ? అది తెలిసినవాఁడు మానవుఁడు విజ్ఞాని కాఁగలఁడు. ఒకటి మాత్ర మున్నది. ఎవఁడును ప్రజ్ఞాని యైనఁ గాని కేవలము విజ్ఞాని యైనంతమాత్రాన పూర్ణజ్ఞాని గాఁజాలఁ డని భారతీయుల మతము.

ఇఁక చరిత్ర యనఁగా నేమో అది మానవజీవితముపై యెట్లాధారపడియున్నదో చూతము. ఒక మనుజుని గూర్చి గాని ఒక కట్టడమును గూర్చి కాని మరియే యితరవస్తువును గూర్చి కాని తెలుపునదియే చరిత్రము. కొందరు మనుజుల చరిత్రములు గలిసి యొక జాతి చరిత్రము గాను ఒక జాతి చరిత్ర మొక దేశచరిత్రము గాను అన్ని దేశముల చరిత్రలును గలిసి ప్రపంచచరిత్ర

గాను పరిణమించుచున్నది. దీని కంతటను మూలము మానవుఁడును మానవ చరిత్రమును. కడకు ప్రపంచక చరిత్ర మాయాదేశములలోని మానవజాతుల యొక్క చరిత్రమే కాని వేరు కాదు. కనుక ప్రతిదేశచరిత్రమును ఆయాదేశములలో నివసించిన మానవజాతులయొక్క ఆయాశతాబ్దములలోని మత, సాంఘిక, రాజకీయ, ఆర్థిక సారస్వత, కళాపరిస్థితులను గూర్చి తెలుపును. ఈవిషయముల నన్నిటిని పూర్తిగ తెలిపినచే కాని సమగ్రమైన చరిత్ర కాఁజాలదు. చరిత్రము పఠనసౌకర్యార్థము జీవితచరిత్ర, మతచరిత్ర, సంఘచరిత్ర, ఆర్థికచరిత్ర, సారస్వతచరిత్ర అని యిన్నియేని విధములుగా విభజింపఁబడినను వాని నొకదాని నుండి మఱియొకటి పూర్తిగ విడదీయుటకు వలను పడదు. అవన్నియు నొకదానిపై నింకొక టాధారపడి యున్నవి. తుద కివన్నియు మొదటి జీవితచరిత్రములే కాని వేరు కాదు. ఎట్లందురేని కొందఱు కవుల జీవచరిత్రలు కలిసి సారస్వతచరిత్ర యగుచున్నది. మఱికొందఱు మతసంస్కర్తల జీవితములు గలిసి మతచరిత్ర యగుచున్నది. అందు కొందఱు కవులుగను, మతసంస్కర్తలుగను కూడ నుండవచ్చును. ఇందుల కాంధ్రసారస్వతములోని లెక్కకు మించి యున్న శైవమతగ్రంథములే సాక్షి. ఇట్లే మిగిలిన చరిత్రముల సంగతియును.

పైచరిత్ర కాధార మెద్దియో చూతము. అది భాష. మన యభిప్రాయములను నోటిమాటలచేఁ జెప్పికొనుటకు భాష యావశ్యకము. భాష యనఁగా నుచ్చరించు ధ్వనుల కూడిక. ఇతరదేశమునఁ గాని యితరకాలమునఁ గాని యున్న వారికి మన యభిప్రాయములను నోటిమాటలచేఁ జెప్పఁజాలము. అందుచే మనము మాట్లాడునది కంటికి కనుపించునట్లు చేయవలెను. అది వారు చూచి చదువుకొనెదరు. అట్లు చేయుటకు లిపి యావశ్యకము. "అసత్యాని శరీరాణి" ప్రాణములు బుద్బుదప్రాయములు. అవి క్షణభంగురములు. కావున మన పూర్వుల యభిప్రాయములు మనము తెలిసికొనుటకును మన యభిప్రాయములను ముందు రాఁబోవు వారలకుఁ దెలియఁజేయుటకును లిపియే యాధారము.

పురాతననాగరికత గలిగి ప్రాచీనంబును సనాతనంబును నగుహిందూమతమునకుఁ బుట్టినిల్లై "ఆర్యావర్తః పుణ్యభూమిః" అన భరతఖండ మొప్పుచున్నది. అట్టి భారతభూమియందలి ఛప్పన్నదేశములలో మన యాంధ్రదేశ మొకటి. ఆంధ్రులనెడి మానవజాతి నివసించిన దేశము యొక్క చరిత్రమే ఆంధ్రదేశచరిత్రము. హిందూదేశము ఛప్పన్నదేశములుగా విభజింపఁబడునాటికే మన దేశమందలి జనులకుఁ బ్రత్యేకభాష యుండుటచే వారాంధ్రులుగను వారి దేశ మాంధ్రదేశముగను విభజింపఁబడి యుండె ననవలసి యున్నది. వారి భాషయే ఆంధ్రభాష. దీనికి ప్రత్యేకలిపి గలదు.

ఆంధ్రలిపి పెక్కుమార్పులు చెంది నేటి కీరూపమున నున్నది. ఇందులకు పూర్వశాసనములలోని శాసనాక్షరములే నిదర్శనము. మన భాషయే తెనుఁగు భాష యనియు తెలుఁగుభాష యనియుఁ గూడ బిలువఁబడుచున్నది. దానిని బట్టి మన దేశమును తెనుఁగుదేశ మనియు తెలుఁగుదేశ మనియు బిలుచుచున్నారు. ఈమన ఆంధ్రభాష "దేశభాషలందుఁ దెలుఁగు లెస్స" అని వినుతి కెక్కినది. దీనినే ఇటాలియన్ అఫ్ ది యీస్టు(Italian of the East)అనికూడ అందురు. పాశ్చాత్యదేశములందు ఇటాలియనుభాష తలమానికమై యెట్లొప్పుచున్నదో ప్రాచ్యదేశములలో మన భాష యంత గౌరవము నందుచున్నది. ఈమనభాషయందు వ్రాయఁబడిన గ్రంథసముదాయమే ఆంధ్రవాఙ్మయము.

ఆంధ్రవాఙ్మయము రాజమహేంద్రవరమున జననమంది నెల్లూరు ఓరుగల్లులలో పెరిగి విజయనగరాధీశుని చెంతకొంతకాలము తంజాపురిని మఱికొంతకాలమును వసించి నేఁడు చెన్నపట్టణము, బందరు, రాజమహేంద్రవరము, పిఠాపురము, విజయనగరము లోనగు పట్టణముల సంచరించుచున్నది.

ఈ సారస్వతచరిత్రమునందు మూఁడు దశలు గాన్పించుచున్నవి. అందు మొదటిది భాషాంతరీకరణ యుగము. దీనికి మార్గదర్శి నన్నయభట్టు. గ్రంథము లన్నియును సంస్కృతముననే యుండెను గాని వాని నాంధ్రీకరించుట పాపహేతువని తలఁచెడి రోజులలో నన్నయభట్టారకుఁడు భారతాంధ్రీకరణము ప్రారంభించెను. పిమ్మట సంస్కృతములోని భారతభాగవతరామాయణాదిగ్రంథము లన్నియును బూర్తిగఁ దెలిఁగింపఁబడినవి.

రెండవది ప్రబంధయుగము. దీనికి మార్గదర్శి పెద్దనామాత్యుఁడు. మనుచరిత్రమే తొలి ప్రబంధము. ఈ రోజులలో నవలలు నాటకములు నెట్లు బయలుదేరు చున్నవో ఆ రోజులలో ప్రబంధములట్లు బయలుదేరినవి.

మూఁడవది ఆధునికయుగము. దీనిని కొందఱు నవలాయుగ మనియును మఱికొందఱు నాటకయుగ మనియును బిలుచుచున్నారు. మేము మాత్రము దీనిని గద్యయుగమనియు (Age of prose) లేక వీరేశలింగ యుగమనియును (Viresalingam Era) బిలుచుచున్నారము. ఈ యుగమునకు మార్గదర్శి వీరేశలింగకవి. అనేకములు నవల నాటకము ప్రకృతిశాస్త్రము జీవచరిత్ర దేశచరిత్ర లోనగు గాఁగల గ్రంథములను వ్రాసియు పత్రికను ప్రకటించియు నెన్నియో విషయముల మార్గదర్శి యాయెను. ఈ యుగమునం దాంగ్లేయసంపర్కఫల మెక్కువగాఁ గానవలసియున్నది.

మన దేశమునం దేకాలమున నేమతము ప్రబలముగ నుండెనో ఆమతగ్రంథములు పెక్కు వరదలవలె మన సారస్వతమునందు బయలుదేరినవి. ఆ మతప్రచారకులు తమ తమ మతసిద్ధాంతముల నిట్లు గ్రంథస్థములు చేయుచు వచ్చిరి. ఇంతియేల మొన్న బ్రహ్మసమాజమతమును బోధించిన వీరేశలింగాచార్యుఁడు ఏ గ్రంథము వ్రాసినను దన మతవ్యాప్తికేఁ గాదే? అటులనే ఏకాలమునను జరుగును.

ఆంధ్రసారస్వతమున మన అనువాదములు వ్రాయు వారి గ్రంథములవంటి గ్రంథములు లేవు. మన పూర్వు లకు అట్టి శాస్త్రముల వ్రాయు అభ్యాసముండినట్లు గా న్పింపదు. ఈ పరిశోధనమార్గ మాంగ్లేయుల శిక్షచే మన సంబంధి భారతీయులందఱు అనేకవిధములఁ బరిశ్రమ చే యుచున్నారు. పూర్వులు పద్యములు వ్రాయుచుండ మాత్రమున వారి పద్యములను వ్రాయుటకు మన శాస్త్ర జ్ఞులు లేరనుట కాదు. వారు వ్రాసిపెట్టిన గ్రంథము లును అప్పటి శాసనములును తామ్రశాసనములును విదేశీయులు మనదేశముఁ గూర్చి వారివారి భాషలలో వ్రాసిపెట్టిన గ్రంథములును మూలాధారములై యున్న వి. వీని నన్నిటిని బాగుగ విమర్శించి సక్రమచరిత్రము వ్రాసికొనుట కవకాశము గలదు. అందుకు పరిశోధన బుద్ధి వ్యాప్తిపరచుట యెంతయు గర్తవ్యము.

ప్రతిదినమును మన యాంధ్రుల నతిశీఘ్ర మెరుఁగఁ బడియున్నారు. తొమ్మిదిశతాబ్దములనుండి యున్న మన సారస్వతము మొన్న నవనాగరుఁడుల శతా బ్దములలో బుట్టిన బంగాళీ సారస్వతమున కేమాత్రము పోలకుండుట యెంతయు సంతాపకరము. వాఙ్మయపరి శోధనమును చరిత్రపరిశోధనమును మొదలైనవి అభివృద్ధిఁజెంద వలసియున్నది.

భావిసారస్వతాభివృద్ధికి సూచనలు గాన్పించు చున్నవి. దేశభాషలన్నియు వలెనే మన తెనుఁగు భాష నవీనాలంకారములను ధరించుచున్నది. భాషాభి మానులు పలువురు పలువిధముల పరిశ్రమ చేయుచు న్నారు. నవలలు నాటకములు వ్రాసిన మాత్రమునఁ గా ర్యము లేదు. అనేకోద్గ్రంథము లితరభాషలనుండి తర్జు మా చేయింపవలసియున్నది. శాస్త్రగ్రంథములు వ్రా యింపవలసియున్నది. ఆంధ్రమున అలంకారశాస్త్రము లేదుగదా? ఛందశ్శాస్త్రము గూర్చి గ్రంథములు లేవని చెప్పవలెనా? మనము చేయవలసిన పని యెంతయో యున్నది. ఇంతియేల! సరియైన ఆంధ్రసారస్వతచరిత్ర లేదుగదా?

ఆంధ్రభారతి ప్రజాపోషణమునం దుండుటచే నేటి కంతయు లేక సెలవులని మాసిక దినదినప్రవర్ధమాన యగుచున్నది. ఎన్నిపత్రికలు ప్రకటింపబడినను ప్రజల తృష్ణ తీరని సమయ మిది.

అనేకపత్రికలాంధ్రభాషయందు వెలువడుచున్నవి. ఏపత్రిక చూచినను వంగదేశీయుల ప్రతిభను గూర్చియును, మహారాష్ట్రుల సమస్యాశక్తిని గూర్చియును, తమిళుల తెలివిని గూర్చియును నింపబడుచున్నది. పొరుగింటి పుల్లమ్మ కాపురము మెచ్చుటేనా మన కర్తవ్యము? మన దేశచరిత్రమును గూర్చి పూర్తిగ పరిశ్రమ చేయు పత్రిక లేకుండుటయెంతయు శోచనీయము.

ఆంధ్రులముగుమనము కేవలమార్యసంతతివారము ను కేవలము ద్రావిడులసంతతివారము గాక ఉభయులసంతతివారమైనట్లు గాన్పించుచున్నది. మనరక్తనాళముల యందీరెండుతెగలవారిరక్తమున ప్రవహించుచున్నది. మనమార్యులమాదిరిగ గోవును పంచభూతములను పూజించుటయే కాక ద్రావిడుల వడువున సర్పములను వృక్షములను కూడ పూజించుచున్నాము.

ఆంధ్రభాష మాట్లాడబడు దేశమే ఆంధ్రదేశము. ఈఆంధ్రదేశము యొక్క సరియైన పటము నేటివరకు లేదు. ఆంధ్రదేశము యొక్క నైసర్గికస్వరూపమును శీతోష్ణస్థితులును ఆంధ్రుల యొక్క స్వభావమునకును చరిత్రమునకును యెంతవఱకు కారణభూతములో తెలిసికొనవలసియున్నది. ప్రస్తుతము తెలుగుమాట్లాడు దేశమే ఆంధ్రదేశముగా యెల్లప్పుడు నుండెననుటకు వలను పడదు. ఈఆంధ్రదేశము వేరు వేరు శతాబ్దములయందు వేరువేరుఎల్లలు గలిగి యుండెను. ఈదేశమును పశ్చిమ చాళుక్యులు, రాష్ట్రకూటులు, పల్లవులు, కాలమర్యులు కాకతీయులు విజయనగరరాజులు పాలించిరి. పిదపగాక కొండవీటి రెడ్డిరాజులు వెలమరాజులు క్షత్రియరాజులు తురకరాజులు పాలించినట్లు దెలియుచున్నది. నేడు దీని నాంగ్లేయులు పాలించుచున్నారు. ఆంధ్రుల రాజ్యము కొంతకాలము పాటలీపుత్రమువఱకును వ్యాపించినట్లు దెలియవచ్చుచున్నది. హైదరాబాదునందలి తెలంగాణ మంతయు పూర్వము తెలుగుదేశమై యుండెననుట కెన్నియేని నిదర్శనములు గాన్పించుచున్నవి. కనుక ఆంధ్రదేశమును గూర్చియును దానిని పాలించిన రాజులను గూర్చియు దెలిసికొనుటకు విశేషపరిశ్రమ చేయవలసియున్నది.

ఏదేశమునందును మతసాంఘిక విషయములను విడదీయుట అరుదు. కట్టు బొట్టు తిట్టు తుడకభోజనము దగ్గరనుండియు ఒకమతమునకును యింకొకమతమునకును తారతమ్యము గాన్పించుచున్నది. మతాచారములే సంఘాచారములుగా నున్నవి. భారతభూమి హిందూమతమునకు బుట్టినిల్లని యిదివరకే నుడివితిమి. ఈమత మొకనిచే బోధింపబడినది కాదు. దీని కాధారములు వేదఋక్కులు. ఈఋక్కు లాయాకాలముల యందు ఆయాఋషులచే జెప్పబడినవి. కావున దీనికే ఋషిమత మని పేరు. హిందూదేశమునందు బయలుదేరిన మతములన్నియు నీఋషిమతముయొక్క శాఖోపశాఖలే. తుదకు మహమ్మదీయక్రైస్తవ మతములును హిందూమతశాఖలైన బౌద్ధయాదవమతములనుండి పుట్టినట్టు చెప్పుచున్నారు. కృష్ణుని యొక్క మారుపేరే కాని క్రయిస్తను వాడు పుట్టనే లేదను వారుగూడ కలరు. క్రైస్తు అను నాతడుండినను మానినను కొద్దిగనో గొప్పగనో హిందూమతసిద్ధాంతము లందుగలిసిన వనుట నిర్వివాదాంశము.

ఈమతసంస్కర్తపేరును ఆంధ్రదేశమునందు పుట్టకపోయినను బౌద్ధజైన, శంకరరామానుజ, మాధ్వబసవేశ్వరమహమ్మదీయక్రైస్తవబ్రహ్మసమాజాదులు ఎన్నియేని మన దేశమున నున్నట్లు గాన్పించు చున్నది. ఈమతములు మన దేశచరిత్రమునం దేయేమార్పులు చేసినవో చూపవలసియున్నది.

మతప్రచారకు లందఱును పాలించు రాజులను దాము వశము చేసికొని తామే రాజ్యము చేసినంత యధికారము ప్రజలపై చలాయించిరి. పండ్రెండవ పద

పూర్వపు శతాబ్దములలో మతోద్రేకములు ప్రబలముగనుండె డివి. ఏ మతమువారు తామతసిద్ధాంతములను గ్రంథస్థములు చేయుచు కుప్పలు కుప్పలుగా పొత్తములు వ్రాసి సారస్వతము నభివృద్ధిపరచిరి. ఇదిగాక బౌద్ధారామతీములు శిల్పాదికళల నభివృద్ధి పరచినట్లు గాన్పించుచున్నవి. ఇందులకు అమరావతి స్థూపములోనుగాంగల నేక ప్రబల నిదర్శనములు. నేడు మనకు వింతగా నుండు వీర పూజలు లోనైన యాచారము నెన్నియేని పూర్వము సంపూర్ణాంగముగా నుండినట్లుల తెలియ వచ్చుచున్నది. ఆకాలమునందలి రాజులను భిన్నభిన్న మతములు వారిని భిన్నభిన్న రీతులుగాం ముక్కలుగా నింటకట్టగానుగు లలో పెట్టి యాడించుటయు వారివారి మతసాంప్రదాయ భాగములను బట్టి శిక్షించుచుండెడివారు. పట్టినను సాంఘికవిషయములను ఇంకను అప్పటి స్త్రీలనేక వస్తువులను ధరించెడివారో ఎట్టి బట్టలను కట్టెడివారో ఆసంగతులును ప్రజామతమును సంఘమునందును రాజకీయవిషయములందును ఆర్థికపరిస్థితులందును సారస్వతమునందును శిల్పకళాభివృద్ధియందును దేశమునందేయే రీతిగా మార్పులను జేసినదో కనుగొనవలసి యున్నది. ఈవిషయము లన్నియును మనము పరిశోధన చేసి తెలిసికొనవలెను.

ఆంధ్రదేశమున కితరదిక్కుల యందెల్లలుమాత్ర ముండినను తూర్పుయెల్ల మాత్ర మెప్పుడును సముద్రమే. మన దేశము సముద్రమునంటియుండుటచే ఆంధ్రు లితర ఖండవాసులతో సముద్రము మీద వర్తకము చేయుచు నౌకానిర్మాణపటుతులై యుండెడివారు. మన దేశమునందు నేతపరిశ్రమ ఎక్కువగ ఉండుటచే గాక మన దేశవస్త్రముల ఖ్యాతి ఖండాంతరములందుకూడ వ్యాపించియుండెను. ఆకాలమునందే యే నాణెములు దేశమునందుండెడివో ఏయే పట్టణములందేయే పరిశ్రమలు జరుగుచుండెడివో తెలిసికొనవలసి యున్నది. శిల్పాదికళ లభివృద్ధి నందె ననుటకు దేశమందలి బౌద్ధ స్థూపములును జైనవిహారములును ఓరుగల్లు హంపిలోనైన ప్రదేశములందలి కట్టడములే చెప్పక చెప్పుచున్నవి. ఈసందర్భమున మన పూర్వుల గ్రంథలేఖనానైపుణ్య మెంతయును ప్రశంసనీయము. ఎన్నియో శతాబ్దముల క్రితము వ్రాయబడి గ్రంథములు మనకు లభించుట కీలేఖకు లెంతయు వంద్యులు. ఈతాళపత్ర గ్రంథము లన్నియును శిథిలము గాకుండ జాగ్రతచేయనిచో మన వాఙ్మయమునకు కూడగానిచేటు వాటిల్లనమాట నిక్కము. ఇప్పటికే అనేకగ్రంథములు పోయినవి. దొరక వలసిన గ్రంథము లెన్నేని గలవు. కావున దొరికినమట్టు వానిని ప్రజలును కవిగ్రంథములను ప్రోగుచేసి జాగ్రత చేయుట కర్తవ్యము.

ఇంత చరిత్రము వెనుక నిడుకొని దానిని గూర్చి ప్రకటించక ఇతరవిషయములను గూర్చి మాన పత్రికలు ప్రకటించుచుండుటయు విస్మయానందములు గొలుపు చున్నది. ఇంట గెలువక రచ్చ గెలువ ప్రయత్నించు మాట. మన పూర్వుల ప్రతిష్ఠ మనకే తెలియనిచో నితరులకు దెలియునెట్లు? మనయాంధ్రదేశము యొక్క సంగతి ఇతరభాగస్థులకే తెలియనప్పుడు ప్రపంచ మున కెటుల తెలియగలదను మాట.

వీరేశలింగకవి బ్రహ్మసమాజమతమును మన దేశమున బోధించుటమూలమునను హనుమంతరాయుడు దేశీయకళాశాల స్థాపించుట వలనను మన పూర్వులు బయలుపడిన వని చెప్పవచ్చును. ఈమహోద్యమగారకరణోద్యమములో మాత్ర మాంధ్రదేశము యొక్క ఖ్యాతి ఆసేతుహిమాచలమును వ్యాపించినది. దేశీయమహాజన సభ పుట్టిన దాది మనదేశమునం దెన్నడును జరుగకుండుటయు ఈసంవత్సరమే ఆంధ్రదేశమునం దది జరుగుటకు తీర్మానింపబడి కాకినాడయందు జరుగుట యాంధ్రులకు నిదర్శనము. ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రమును ప్రత్యేకవిశ్వవిద్యాలయమును కూడ త్వరలో రానై యున్నవి. ఇతరదేశవిషయములను గూర్చి తెలిపెడి పత్రిక లెన్నేని కలవు. ఈసంగతులన్నియు పర్యాలోచించి పైన వివరించిన ఆంధ్రదేశాభ్యుదయ విషయ ములను గూర్చి విపులముగా వర్ణించి ప్రకటింపవలెనని తలచి దీనికి "ఆంధ్రసర్వస్వము" అని నామకరణ మొనర్చితిమి. ఈనామమే ఆంధ్రులందర నీవిషయమున పాల్గొనవలెనని సూచించుచున్నది. ఆంధ్రుల ప్రతిభను చాటుటకే వెలువడినది ఈ మా "ఆంధ్రసర్వస్వము"

ఏడిది వేంకటరావు

ఆంధ్రదేశము—38వ దేశీయ మహాజనసభ

కాకినాడ డిశంబరు 1923

దేశీయమహాజనసభ 38 సంవత్సరములకు మన ఆంధ్రదేశమున జరుపు భాగ్యము మనకుఁ గలిగినది. "శ్రేయాంసి బహువిఘ్నాని" అనునట్లుల గాలివానవలన పెట్టిన యిక్కట్టులు వాటిల్లినను వాని నెల్ల సరకుగొనక తదేకదీక్షతో ఆంధ్రు లందఱును అందు ముఖ్యముగ కాకినాడపురవాసులును నిద్రాహారములైనను మాని వారి వారి నియుక్తకార్యములను నెరవేర్చిరి. 1916 సంవత్సరమున ఆంధ్రమహాజనసభ జరిగిననాటనుండియే దేశీయ మహాజనసభకూడ ఈ నగరమున సమావేశము చేయవలె నని కాకినాడపురవాసులకు గలిగిన కోరిక నేటికి సిద్ధించినది.

‡ప్రసిద్ధమగు ప్రాచీనభారతవర్ష యితిహాసము నందు ఒకకాలమున ఆంధ్రులు ప్రధానస్థానమువహించి తచ్చారిత్రమునకు వన్నె దెచ్చిరి. క్రీస్తుశకమునకు రమారమి మున్నూరు సంవత్సరములకు పూర్వమే కృష్ణాతీరమున (ధరణికోట) ధాన్యకటకమును రాజధానిగా జేసికొని పూర్వపశ్చిమసముద్రతీరముల రెంటిమధ్య నున్న రాష్ట్రము నంతయు పరిపాలనము చేయుచు క్రమక్రమమున తమరాజ్యమును ఉత్తరహిందూస్థానమున వ్యాపింపజేసి మగధదేశము నాక్రమించి సామ్రాజ్యమును స్థాపనగావించి పాటలీపుత్రమునందు నన్నూరు సంవత్సరములు రాజ్యపాలన నడిపించిరి. మఱియును లోకప్రసిద్ధములగు తక్షశిల నలంద మొదలగు విశ్వవిద్యాలయములవలెనే ప్రఖ్యాతమైన విశ్వవిద్యాలయమును ధాన్యకటకమునందే ప్రతిష్ఠాపనచేసిరి. ఇప్పటి బౌద్ధస్తూపము చిత్రవిద్యానైపుణ్యమునం దనన్య మకుట చేత అందలి ప్రధానశిలాచిత్రములను లండను పట్టణము నందలి ప్రశస్తవస్తుప్రదర్శనశాలకు గొనిపోబడి యున్నవి.

తురుష్క-రాజ్య ప్రాబల్యకాలమునందు సహితము ఆంధ్రులు విజయనగరసామ్రాజ్యమును స్థాపించి చిరకాలము భారతీయ నాగరికతను పోషించిరి. ఆంధ్రమండలములు ఆంగ్లేయ ప్రభుత్వమునకు జేరిన పిదప ప్రజాభ్యుదయము లెక్కింపబడక, ఆంధ్రుల అన్యభాషా ప్రజలతో కలుపబడి పరిపాలింపబడుటచే, ఆంధ్ర వ్యక్తిత్వము పొత్తిగా మఱుగుపడిపోయెను. కాని వంగరాష్ట్ర విభజన కాలమున, అఖిలభారతదేశమునందు వ్యాపించిన జాతీయోద్యమప్రభావముచే మేల్కాంచి, జాతీయాశయముల దేశమున వ్యాపింపజేయుటయే గాక జాతీయతను దృఢపఱుప, భారతదేశమునందు భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణముకొఱకు "ఆంధ్రోద్యమము" కొనసాగించిరి. దేశీయమహాసభవారిచే అనుమత మంగీకరింపబడుటకై, ప్రయత్నము గావించి, ఆంధ్రదేశము ప్రత్యేకరాష్ట్రముగ పరిగణింపవలెనని కోరిరి. ఆప్రయత్నమందు కీర్తిశేషులగు లోకమాన్యతిలకమహాపురుషు డొసఁగిన సహాయము కృతజ్ఞతాపూర్వకముగ స్మరింపదగినది. ఆప్రయత్నమువలన కాంగ్రెసు వ్యవహారములందు, ఆంధ్రదేశము ప్రత్యేకరాష్ట్రముగ నంగీకరింపబడెను. అప్పటినుండియు ఆంధ్రుల ప్రత్యేకవ్యక్తిత్వము ప్రకటించుటకు కొంత యవకాశము గలిగినది. తర్వాత, అసహాయోద్యమ ప్రారంభమునందే విశాలహృదయమును, దూరదృష్టిగల గాంధీమహాత్ముఁడు భాషాప్రయుక్తరాష్ట్రసూత్రమును స్వరాజ్యప్రాప్తి ప్రధానసోపానముగ గ్రహించి భాష ననుసరించి రాష్ట్రవిభాగము గావించి, ఆయారాష్ట్రముల ప్రత్యేకవ్యక్తిత్వప్రాబల్యమున కవకాశముకల్గించెను. అట్లుచేయుటచే అన్నిరాష్ట్రములవారును భారతజాతీయతాభివృద్ధికై తమవ్యక్తిప్రాబల్యము ననుసరించి యథాశక్తి దోహదము గావించిరి. దానింబట్టియే నేను ఆంధ్రదేశమునకు తోడిరాష్ట్రములవారి నందఱి నాహ్వానము గావించి సన్మానించుభాగ్యము బట్టినది.

---

‡ 38వ దేశీయమహాజనసభ ఆహ్వానసంఘాధ్యక్షులగు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి ఉపన్యాసమునుండి ఎత్తి అచ్చొత్తింపఁబడినది.

ఆంధ్రదేశము నందు [illegible] గోదావరీ మండలము సుప్రసిద్ధమైనది. ఈ మండలము గోదావరీ [illegible] పావనమై, రసవంతమై, ధనధాన్యసమృద్ధిచే నొప్పారు చున్నది. ఆంధ్రచాళుక్యవంశ [illegible] యందుండుటను, ఆంధ్రభాషాపోషకుండైన [illegible] రాజరాజనరేంద్రుడు ఇక్కడనే [illegible] రాజమహేంద్రవరమును రాజధానిగా చేసికొని, ఈ దేశమును పాలనచేయుచుం డెను. ఆంధ్రమహాభారతము [illegible] యమునకు నన్నయభట్టారకుండా రాజరాజనరేంద్రుని [illegible] ఆంధ్రగ్రంథము రచించెను. [illegible] రాజయులు, కవిశ్రేష్ఠులు, మహావిద్వాంసులు. [illegible] వేదాంగకోవిదులు [illegible] ఈ మండల మునకు వన్నె తెచ్చిరి. మరియు [illegible], [illegible] పత్రికాసంపాదకులు, [illegible] లగు ఆంధ్రగ్రంథములు [illegible] చేయుటయే గాక [illegible] ఆంధ్రదేశమున [illegible] హిందూ [illegible] వంశ [illegible] కందుకూరి వీరేశలింగకవి [illegible] ప్రదేశమునందే తన జీవితము నంతయు గడపెను. ఇప్ప టికిని ఈ మండలము [illegible] విద్యాగారమై యున్నది. ఇట్టి మండలమున ఆంధ్రదేశమునందు [illegible] చెప్ప దగిన కాకినాడపట్టణమున అపూర్వముగు ఈ మహాసభను సాగించుట ఈ మండలగౌరవమునకు తగినదే యున్నది. ఇందుగూర్చి ఈ మండలవాసుల—అందు ముఖ్యముగ ఈ పురవాసుల యుత్సాహము గణనాతీతము. (అ. ప)

రాష్ట్రీయసభలను సమావేశముచే యుటకు దొలు దొలుత మొదలిడినది మన యాంధ్రదేశ మని అంద [illegible] సంగతియే. మొదటి ఆంధ్రమహాజనసభతోడనే ఆంధ్రోద్యమము ప్రారంభమైనది. ఆంధ్రోద్యమ [illegible] ప్రారంభింపఁ బడినదో అది నేటికి క్రియారూపమున [illegible]. దేశీయ మహాజన సభ భాషాప్రయుక్తరాష్ట్రవిభాగము నంగీకరించినది. పరి పాలనముకూడ [illegible] ఆంధ్రదేశమునకుఁ బ్రత్యేక రాష్ట్రము నొసంగెదరుగాక.

[illegible] ప్రారంభించినవా [illegible] చేసినట్టి [illegible] [illegible] ఆంధ్ర [illegible] చేసిరి. [illegible] మహాత్ముడగు [illegible] [illegible] [illegible] హిందూమహమ్మదీయులు [illegible] [illegible] చేసి [illegible] [illegible] మహాత్ముని [illegible] [illegible] [illegible] తెలుసుకొని [illegible] [illegible] వారి [illegible] నాయకుని [illegible] యుండెను. [illegible] దుండెను. అతని [illegible] తెలియును. [illegible] హిందూదేశమున హిందువులు [illegible] మహమ్మదీయులు [illegible]. ఈ [illegible] తెలుసుకొని [illegible] స్వరాజ్యము [illegible] టరదు. ఈ [illegible] సమయమున [illegible] చినచేగాని [illegible] సంపాదనము [illegible]. సూర్యచంద్రులవలె [illegible] హిందువులయొక్కయు మహమ్మదీయులయొక్కయు [illegible] శ్రీ అలీసోదరులే. హిందువులను మహమ్మదీయులను ఏకము చేయుటకును, [illegible] భాగములను వారిని స్వరాజ్యపక్షమువారిని ఏకాభిముఖులను చేయు టకును మహాత్మాగాంధిగారికన్న అత్యధికసమర్థులు.

ఇందుకు కారాగృహమునుండి వచ్చిన వెంటనే ఢిల్లీకి పోయి శాసనసభాప్రవేశమునుగూర్చిన భేదాభిప్రాయములను సమాధానపఱిచి యింటిలో పోరు లేకుండ చేసిన విషయము మంద ఱెరిగినదే.

డిశంబరు ౨౬వ తేదీని అలీసోదరులకు కాకినాడనగరమున జరిగిన ఊరేగింపు టుత్సవమెంతయుఁ గొనియాడఁదగియున్నది. ఆనాటి యలంకారములకు మేర లేదు. దేశీయమహాజనసభాగారమంతయు శుద్ధ ఆంధ్రఖద్దరుతో నిర్మింపఁబడినది. మంటపమంతయు దేశనాయకుల చిత్రపటములతో నలంకరింపఁబడెను. అందు యథావిధిగ మహాత్ముని చిత్రపటమున కగ్రస్థాన మొసఁగఁబడెను.

దేశీయమహాజనసభ డిశంబరు 28 తేదీని వేదపఠనముతో ప్రారంభ మాయెను. ఆహ్వాన సంఘాధ్యక్షులగు కొండా వెంకటప్పయ్యపంతులుగారు తమ ఉపన్యాసమును హిందీలో చదివిరి. దీనిని బట్టి చూడ ఆంధ్రదేశమునందలి హిందీప్రచారము ప్రశంసనీయమే కాని యింతదనుక నాంగ్లవాఙ్మయముచే నణఁగ ద్రొక్కఁబడిన ఆంధ్రవాఙ్మయము ఇంతటినుండి హిందీ వాఙ్మయముచే మఱెంత అధోగతి పాలు చేయఁబడునేమో యను భీతిజనించుచున్నది.

మున్నొకమారు నగరమునఁ బులుసు సాంబమూర్తిగారిచే జాతీయపతాకము నెలకొల్పఁ బడుటయు దాని గోదావరీమండలాధికారి యగు బ్రేకన్‌దొరగారూడఁ బెరికించుటయు తటస్థించినది. అప్పురముననే జయజయధ్వానములతో మౌలానా మహమ్మదాలీగారిచేత జాతీయపతాకము నెలకొల్పబడుట యెంతయు సమంజసము. స్వాగత సంఘాధ్యక్షుని యొక్కయు అధ్యక్షునియొక్కయు ఉపన్యాసములు బ్రిటిషబహిష్కార మవలంబించుచున్నవి. ఢిల్లీసమాధానమునకు భంగము వాటిల్లకుండుటయు పీరియవురి యొక్కయు ఆశయు మనవలసియున్నది. అధ్యక్షుఁడు ఇతరవిషయములకన్న హిందూమహమ్మదీయసమస్యను గూర్చి చాల దూరము నడిచెను. హిందూమహమ్మదీయసఖ్యాన కుదురుటకు పూర్వము గోవధ మాన్పు టవశ్యకర్తవ్యము.

శాసనసభా బహిష్కారముపట్ల వాదోపవాదములు జరిగినవి. ఈవిషయమునుగూర్చి చర్చించవలసిన అవసరము గనఁబడదు. దాను తలచుకొనిన కార్యమైపోయినది. అదికాక పోయినను శాసనసభాప్రవేశము గావలెననుటలో నిది అతనియింట పెండ్లికాదు. మహాత్ముఁడీతఱి నున్నచో దేశకాలపరిస్థితుల ననుసరించి దీని నంగీకరించి యుండునేమో. తాను పెట్టిన బార్డోలీ శాసనాతిక్రమణ తీర్మానమును రద్దుచేసికొనలేదే?

కాకినాడసభ స్వరాజ్యపక్షసభ్యు లేమను ప్రయాణప్రభృత్యములు స్వీకరింపఁగూడదనియు ప్రజల యొక్క ప్రతినిధులు ప్రజలవలెనే యుండవలెను గాని కమిటీలలో సభ్యత్వము నంగీకరింపరాదనియు సభ్యులందఱును శుద్ధఖద్దరువస్త్రములనే ధరించవలెననియు సూచించుచున్నది.

ఈసభ అఖిలభారతఖద్దరుసంఘమును స్థాపించినది. ఈసంఘసభ్యులు మౌలానా షౌకతాలీ జమ్నాలాల్ బజాజ్ శంకరలాల్ బాంకరు అనువారు ఈఖద్దరు నిర్మాణమున యితరరాష్ట్రములకన్న ఆంధ్రరాష్ట్రమున సహజమైన సౌకర్యములు మెండు. షౌకతాలీగారు తమ జీవితమును ఖద్దరునిర్మాణమునకై వినియోగించెద మని వాగ్దానము చేసిరి. ఈపరిశ్రమ స్త్రీలపైనెంతయు నాధారపడియున్నది.

ఇఁక మహాత్ముని సందేశ మని మహమ్మదాలీగారు చదివిన చదువు లెంతవఱకు యదార్థమో మహాత్ముఁడు శ్రీనివాసశాస్త్రిగారికిఁ జెప్పిన ఆతుర సమాధానమువలనఁ దేటతెల్లము కాఁగలదు.

రాఁబోవు సంవత్సరము కాంగ్రెసుసభ కర్ణాటకరాష్ట్రమునకు దేశపాండ్యాగారిచే నాహ్వానింపఁబడినది. స్వరాజ్యోద్యమములో ఆంధ్రులును కర్ణాటకులును సమానముగనే పనిచేయుచున్నారు. రాఁబోవు సభకు గాంధీమహాత్ముని అధ్యక్షునిగఁ జేయుటకు దేశపాండ్యాప్రభృతులు పాటుపడుదు మని తెల్పిరి. వారికోర్కె సిద్ధించుగాక.

కాకినాడసభ దేశములోని అన్ని పక్షములవారికిని

సమన్వయము చేయుట కెంతయో తోటుపడినది. అధ్యక్షుడు నడిపినటుల యరవాడజైలు తలుపు తెరుచు చెవిని చేయుటకు లోహము మన ఆంధ్రదేశమున దొరకినది. ఇక తాళము చెవి చేసి గాంధీమహాత్ముని వెలుపలకు తీసికొని వచ్చుటయే తరువాయి. ఈసభ మహమ్మదాలీగారు నడిపినటుల కపిపతి కాంగ్రెసుసభ యగుగాక.

కాకినాడయం దీసభ జరిగిన స్థలము యొక్క విస్తీర్ణము 120 యకరములు. ఈభాగమునకు ఎల్విన్ పేట యని పేరు. దీని కిప్పుడు గాంధీనగర మని నామమిడిరి. ఇకమీదనుండి మా కాకినాడవారము ఈభాగమును ఎన్నటికిని గాంధీనగర మనియే పిలిచెదము గాక. గాంధీనగరమును యింజనీరు వెంకట్రావు గారు పాకతాబాదు ప్లాను వేసి నిర్మించిరి.

ఈసభకు 4500 మంది సనాతనసంఘసభ్యులుగ చేరిరి. 150 మంది స్త్రీలు వాలంటీర్లుగా చేరి అత్యుత్తమముగ సేవ చేసిరి. దామాషాయిని సభకు 50000 మంది వరకు వచ్చిరి. మునిసిపలువారును, రైల్వేవారును, టపాతంత్రీ కార్యాలయముల వారును, కోఆపరేటివు బాంకివారును, వైశ్యులును ఎవరెవరికి తోచినదివారు అన్నివిధముల సహాయము చేసిరి.

సభ ముగిసిన నాటి రేయి 3000 మందికి ఏకపంక్తి భోజనము పెట్టబడెను. ఈసమయమున దూరభారమనక ప్రయాసలు పడుచు కాకినాడకేతెంచిన అకాలీసోదరుల ధైర్యసాహసములను మెచ్చుకొనవలసియున్నది. అంత దూరమునుండి యింతదూరము వచ్చి లేవనెత్తి అకాలీవారి కెల్ల ఉచితముగ భోజనము పెట్టుటకు వారికే చెల్లినది. ఈము పొందిన శిక్షామార్గము మన మందరమును నేర్చుకొనవలసినదే.

గజ్జాబా పెద్దీలో సర్జాబా కాకపోతే అని నటుల ఈమహాజనసభా సందర్భమున 1 అఖిలభారత కిలాఫత్ మహాసభ 2 అఖిలభారత గ్రంథాలయప్రచారమును 3 అఖిలభారత ఖద్దరుప్రదర్శనము 4 అఖిలభారత విశ్వకర్మమహాసభ 5 [illegible] మహాజనసభ 6 అఖిలభారత విద్యార్థి మహాజనసభ 7 అఖిలభారత వాలంటీరుసభ 8 హిందీసాహిత్యసమ్మేళనము 9 భారతమహిళా మహాజనసభలు జరుగుచుండెను. ఇందు ఖద్దరుప్రదర్శన మెంతయు కొనియాడదగినది.

ఏడిది వెంకటరావు

గాంధీమహాత్మునకు శస్త్రచికిత్స

1924 జనవరినెల మొదటను మహాత్ముని ఆరోగ్యమునుగూర్చి భారతదేశమంతయు అట్టుడికినటుల నుడికినది. దేశమునందు దేవాలయముల చూడినను మహాత్ముని ఆరోగ్యాభివృద్ధికై భగవంతునికి జేజేలొనర్చని వారు లేరు. ఇది భారతీయులకు నవీనము కాదు.

గాంధీమహాత్మునకు డిశంబరులోనే పొత్తికడుపు నొప్పియు, జ్వరమును ప్రారంభమాయెను. అందుచే వారు ఆనాటి కానాడు కృశించసాగెను. పదిపదిహేను దినములవరకు డాక్టరు లేమున్నా వ్యాధిని పోల్చలేకపోయిరి. జయిలు అధికారులు మహాత్ముని వ్యాధినిగూర్చి భయమంది సివిలుసర్జను కలనలుమాడకు గారికి 6వ తేదీని చూపిరి. అంతమాడకుగారు పరీక్షించి కడుపులోని రణమును గుర్తించిరి. 12 తేదీని శస్త్రచికిత్స చేయబడుటకు మహాత్ముడు ఎరవాడ జయిలునుండి పూనానగరమందలి సస్సూను వైద్యశాలకు దీసికొని పోబడెను. 14వ తేదీని కలనలు మాడకుగారు సర్జను జనరలు కలనలు హంటను గారితో సంప్రదించి రాత్రికి రాత్రిచాల కుశలతతో శస్త్రమొనర్చిరి. శస్త్రచికిత్స చేయుచుండగా దీపము లన్నియు నారిపోయినను వెనుదీయక ధైర్యముగ శస్త్రముచేసిన మాడకు గారి సామర్థ్య మెంతయు ప్రశంసనీయము.

గాంధీమహాత్ముడు మరల పుట్టినటులే శంకమాత్రము లేదు. మహాత్ముని ప్రాణములను నిలిపి భారతీయులకు ప్రసాదించిన కలనలుమాడకుగారిని భారతీయు లెన్నటికిని మరువజాలరు.

శ్రీ కస్తూరిబాయి గవర్నరుగారి కాళ్ల హృదయము చూడ నామమాత్రముగాడు మహాత్ముని వైద్యశాల నుండి మరల కారాగృహము చూపకయే వదలివేయ వచ్చునను కొనుటకు అవకాశము కలదు. చింతల కాజ్ఞ కాని గుటకల కాజ్ఞయేల. అటుపైని అధికారుల చిత్తము నన ప్రాప్తి.

మదరాసుగవర్నరుగారు పిఠాపురముమహారాజావారికి మహారాజాసనదు నొసగుట

29—1—1924—మంగళవారము

చెన్నరాజధాని గవర్నరుగారగు విల్లింగుడన్ ప్రభువుగారు తమ సతీమణితోకూడ జనవరి 29వ తేదీ జయవారమునాడు పిఠాపురము దయచేసిరి.

పిఠాపురము మహారాజావారికి మహారాజా బిరుదము 1922 జూనునెలలో నొసగబడినను బిరుదము యొక్క సనదుపత్రము ఇంతవఱకు వారి కొసగబడి యుండలేదు. దానిని విల్లింగుడన్ ప్రభువుగారు 29వ తేదీని దర్బారుభవనమున మహారాజావారికి ప్రసాదించిరి.

పిమ్మట గవర్నరుగారు పుర మందిరమునకును మహిళాసభాభవనమునకును శంకుస్థాపన మహోత్సవము జరిపిరి. తరువాత పిఠాపురము తాలూకాబోర్డు వారొక అభినందనపత్రమును గవర్నరుగారి కొసగిరి.

ఆ సాయంకాలము మహారాజావారొక గొప్ప విందును చేసిరి. తరువాత సంగీతకాలక్షేపము జరిగెను.

30వ తేదీని గవర్నరు దంపతులు స్మితుహాస్పటలును సందర్శించి; అచ్చటనుండి కాకినాడ వెళ్లి మహారాజావారి అనాథశరణాలయమును చూచి స్పెషల్ ట్రెయినులో చెన్నపురి కేగిరి.

సంఘసంస్కరణమునకును నిమ్నజాత్యుద్ధరణమునకును, ఆంధ్రవాఙ్మయాభివృద్ధికిని ధనవ్యయము చేయుటలో నీమహారాజావారిచేతికి ఎముక లేదను సంగతందరెఱిగినదే. కావున నీగౌరవము వారికీయుటయును వీరికొసగు టెంతయు సమంజసము.

ఏసిరి వేంకటరావు.

హేమంతము

వ. సు. రాయకవి.

ఉ॥ పొట్టకుశీతబాధ నుదయాచలభిల్లుఁడు లేచి వేకువన్
బెట్టలక్రింది యాకులముఁ జెత్త చెదారముఁ బ్రోవుచేసి యా
మట్టున నిప్పువెట్టి చలిమంటకు నూఁదగ ధూమరాశిఁ జూ
పట్టెను కీలివోలె రవి ప్రాచిని దోఁచె హిమానిలోపలన్॥

చ॥ తెలిముగఁ బూచు చెందొగలతోఁ బిహితంబయి రేవునందె చూ
పఱకును స్వచ్ఛవారిఁ గనవచ్చెను నిచ్చెలు వోప్పెఁ బ్రొద్దుటన్
గఱచెను కోఱ లేని పులిగా చలి! గావునఁ గప్పుకొన్న మో
మొఱపుపుఁబచ్చపచ్చడము నీజలదేవత నాఁగ నీతునన్।

కం॥ ఒడలొకఁడె నతికిఁ బతి కను నుడికించోలకగియు సీతును బ్రమాణంబుల్
నడివేసఁగి వేర్వేరని యెడునెడ, నది యేక సాత్మ్య మెటుగ్రాహ్య మగున్.

ఉ॥ దంపతులార! మీానదుమ నం దిసు మంతయుఁ దోఁపనీకుఁడీ
కంపిలఁజేయ మిమ్ము నవకాశము లేశము చిక్కనేనియున్
గొంపలు తూఱితూఱి వెదకుం బాలయల్కల వారి సీతుజిం
తింపుఁడి పార్వతీభవుల నిత్యహిమాలయశృంగధాములన్

చ॥ పదితల లున్న రావణుఁడు బాహుసహస్రము గల్గు బాణుఁడున్
మెనుకులువోలె నేనుఁగుల ద్రింగు మహోదరకుంభకర్ణుఁడున్
మొదలగు రక్కసుల్ భువనముల్ వడఁకించి రటందు రైన నెం
తవి యనకుందు రెవ్వరు దురాగతదుందుభి సీతెఱింగినన్

ఆంధ్ర వాఙ్మయము

ప్రథమ భాగము

[వల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు]

శ్లో॥ ఓంనమస్సర్వవేదాన్త వేద్యాయ పరమాత్మనే మహర్షిభ్యః కవీంద్రేభ్యో గురుభ్యశ్చ నమో నమః

గ్రంథారంభణ సమర్థనము

సచ్చిజ్ఞానానందస్వరూపుఁ డగు పరమాత్ముని సంకల్పమాత్రం బయిన యీమహాసృష్టిలో మానవుని యొక్క శ్రేయస్సునకు జ్ఞానమే మూలము. ఐహికాముష్మిక శ్రేయస్సాధనం బయిన యీజ్ఞానము ప్రాగ్జన్మసంస్కారవిశేషమునఁ నో సత్సాంగత్యమున నో సద్గురూపదేశమున నో, గ్రంథ సేవనమునఁ లోకమునకు విద్యావిహీనులకుం గూడఁ గలుగుచున్నను సర్వజనసామాన్యముగా విద్యయే దానికిఁ బరమ సాధన మనుట నిక్కము. వేదవేదాంగమీమాంసాన్యాయపురాణధర్మశాస్త్రభేదమునఁ బదునాలుగు తెఱఁగులను ఆయుర్వేద ధనుర్వేద నీత్యర్థశాస్త్రంబులం గూడి పదునెనిమిది విధంబులను బాఁగుచున్న యీవిద్య భరతఖండమున నాఁటికి భాష్యదేవత యగు సంస్కృతమున నిబద్ధమై యుండుటయు మనుజుఁడు తన జీవితకాల మంతయును ధారవోసినను సమాకల్యంబుగఁ దెలిసికొనఁదరము గాకుండుటయే కాక విశేషప్రతిభాశాలులకుం గాక యన్యులకు దుర్గమనాహంబుగఁ గూడ నున్నది. ఇంత యేల? ఈసూర్యభావ తొలుత నార్యావర్తమునఁ జేరిన కాలము ఎట్టిదున్నదో యూహింపఁజాలము గాని వేదపఠనానుష్ఠానలేని స్త్రీపురుషుల జ్ఞానోపలబ్ధికై మహర్షులు ప్రసాదించిన పురాణేతిహాసాదులు గూడ నేఁటివఱకు నెల్లవిషయంబుల వ్యాసంగము లగు నార్యసంతతివారికే సులభంబుగఁ దెలియరాని వట్టి యని మనకుఁ దెలియును. ఇఁక వేదవేదాంగాదుల మాట చెప్పనేల? అట్లగుట సంస్కృతంబున నవిద్యలన్నియుఁ గాదు సరిగ నా తెలిసికొని యైనను బూర్తిగఁ జేయుట కొంతమంది కైనను సులభసాధ్యము గాని దని తెలియుచుండఁగా సంస్కృతమే జ్ఞానసాధన మని ప్రతిపాదించుట యెట్లు పొసఁగు నని సంశయము గలుగవచ్చును. కాని యది యెన్నఁడో యెల్లరకును తెలిసిన సంగతి గాని యీ భరతఖండవాసుల జ్ఞానసంపదకు మూలము సంస్కృతమే. ... నుండి నేఁటివఱకు నిరంతరము ... వచ్చిన ది మన మిప్పు డెఱుఁగఁజాలము. సువ్యాప్తి సర్వసామ్రాజ్యపాలనమునందు ... నప్పటి కప్పుడే యీ దేశము నానావిధముల ... దేశభాషలు ... చిన్నచిన్న రాజ్యములు స్థాపించికొని స్వతంత్రజీవనము చేయుట సంభవించిన వరుటం జేసి యీనాఁటి భారతీయుల జ్ఞానాభివృద్ధికి సహకారు లగునవి గూడఁ బ్రత్యక్షముగను, పరోక్షముగను, సాహాయ్యకారులైన వని గ్రహింపఁదగును. ఏకో యొక్కటి రెండో సంస్కృతసంపర్క మించుకయును లేని స్వతంత్రదేశభాషలుగాఁ బదభిదానములు గలంతుట విమర్శనాత్మకము గాని యది మనకుఁ బ్రకృతాంశము గామి నిందుఁ జర్చనీయము గాదు. కొంచెముగనో, గొప్పగనో గీర్వాణ వాణీకరావలంబనము లేని దేశ్యమే లేదనుట సిద్ధాంతము నే మన మనుసరింతము. అట్లు సంస్కృత సాహాయ్యంబున నభ్యాసించిన భాషలలో నొకటియై మన జ్ఞానాంకురమునకు బీజ మయిన మన మాతృభాషా విశేషమెంత మెలంగుట యెల్ల యాంధ్రులకు ముఖ్యకర్తవ్యము గావున శక్తికొలఁది దాని వివరింపు నుద్దేశముతో నీగ్రంథ మారంభింపఁబడుచున్నది.

ఆంధ్రభాషాశబ్ద నిర్వచనము

[1]భాష ధాత్వర్థమును బట్టి జనులు పరస్పరాభిప్రాయము దెలియుటకై యేర్పఱచికొనిన వా[2]గ్రూ

---

1 భాషవ్యక్తాయాం వాచి. భాష్యత ఇతి భాషా

2 వచపరిభాషణే. ఉచ్యత ఇతి వాక్

...ము గైన గుర్తుల భాష యని తెలియుచున్నది. అవి గాం [illegible] ప్రాపమునందే వ్యత్యాసము [illegible] [illegible] (ధ్వని) భాష [illegible] శ్రుతిని [illegible] కాలక్రమమున బహుశబ్దజాల [illegible] భాషాసంప్రదాయము. [illegible] విధముగా [illegible] భాష యనార్య తెగ [illegible] లనెడి యొక తెగవారి భాష కాంధ్రమను పేరు కలిగిన దనుట నిజము.

మొట్టమొదట నాంధ్రవంశ్యులను నాంధ్రరాజులచే మన దేశము పాలింపఁబడినట్లును దానంజేసి దేశమునకుఁ బ్రజలకు భాషకుఁగూడ నాంధ్రనామము వచ్చినట్లును కొందఱు తలంచుచున్నారు గాని యది సమీచీనము గాదు. ఏమనఁగా? రాజువలన దేశమునకుఁ బేరు వచ్చిన దనుటకు భరతుఁడను రాజుచేఁ బాలింపఁబడిన జంబూద్వీపైకదేశమునకు భరతవర్షము భరతఖండము ననెడి పేళ్లు గలిగిన వనెడి మన ప్రాచీనమహర్షుల నిర్వచన మొకటి నిదర్శనముగా నున్నది. గాని యిట్లు సుప్రసిద్ధమయిన రెండవ యుదాహరణ మొందును గానరాదు. పోనిండు. ఆయాంధ్రరాజులిందఱి యాంధ్రులలోని వారేమో! ఈ తెగలోనివా రగుటంజేసి వారివలన దేశమునకీ పేరు వచ్చియుండునని యూహించినను మొదటికే మోసము వచ్చుచున్నది. వారి భాష ప్రాకృతమఁట. వారి ప్రధానరాజధాని పాటలీపుత్రమఁట. వారు దీనితో కూడ మగధ కర్ణాటమహారాష్ట్రములను గూడఁ బాలించిరఁట!. వారి భాషయే యాంధ్రము గాని యపుడు వారియాంధ్రుల తెగలోనివా రగుటయు వారిని బట్టి దేశమునకీపేరు వచ్చుటయు నెట్లు సంభావ్యమగును? ఇది గాక వారివలననే దీనికీ పేరు వచ్చెనేని వారు ప్రధానముగా నేలిన మగధాది దేశముల కట్టి పేరు రాలేదు? కావున నాంధ్రులకు నివాసమైన యాంధ్రదేశమును బాలించినవా రగుటచే వారి కాంధ్ర రాజు లని కూడఁ బేరు వచ్చి యది యట్లే స్థిరపడఁగా దానింబట్టి వారి వంశమువారి కాంధ్రవంశ్యులను పేరు కలిగినదేమో యని యూహించుట యుక్తము. లేదా? ఒకవేళ యాయాంధ్రరాజులు దొలుత నిందలి యాంధ్రులలోనివారేయయినను శక్తిశీలికచే మగధదేశమాక్రమించి పాటలీపుత్రము రాజధానిగా దాని నేలుచు స్వజాతినామము విడువకున్నను గాక యాంధ్రవంశ్యులనుగా దమ్ము వ్యవహరించుకొనుచు స్వభాషయగు నాంధ్రమును కం దనకాలములేమి దానికి దూరులై భాషచేఁ బాకృతులై యుండఁగాఁ గాలక్రమమున నయ్యాంధ్రవంశ్యులు తమవారి తెగలలోని వారైనట్లు మగల నీయాంధ్రదేశమును బాలించి యుండు రని యూహించి యయ్యాంధ్రవంశ్యనామమున కుపపత్తిఁగల్పించుట సమంజసము. అంతియకాని వారి యేలుబడివలన మనదేశమున కాంధ్ర నామ పేరు గలిగిన దనుకల్పనము మాత్రము న్యాయ్యము గాదు. ఇదిగాక యొందయిన దేశమును బట్టి ప్రజలకుఁ బేరు వచ్చిన ట్లొకటి రెండుదాహరణములు దొరకకపోవు గాని తఱచుగాఁ బ్రజలవలననే దేశమునకుఁ బేరు గలుగుట సహజము. ఇందులకు అంగ, వంగ, కళింగ, కురు పంచాల చోళ కేరళ యవనాది దేశనామములే యుదాహరణము.

ఆంధ్రులనెడి యొక తెగవారు గల రనుటకుఁ బురాతన గ్రంథములయందుఁ గొన్ని సూచనలు గానవచ్చుచున్నవి. గాని వారిందఱి పాతకాపులైన యనార్యులో లేక యావేర నిందరుదెంచిన యార్యులో నిర్ణయించుట కాధారము లేవియు లేవు. ఆర్యులు రాకమున్న దక్షిణాపథమున నివసించియున్న పలుతెగలవారు నొకతెగ నుండి యింకొక తెగను వేఱుపఱచుటకై తొలుతొల్త యేర్పరచికొనిన సంజ్ఞ అంధ్రక

పోవు గాని ఓష్ఠ్యము నామ్యులవలన వచ్చు దేమో ప్రమాణముగ్ర శ్రీక్షము లగుటం జేసి [illegible] యూహమాని [illegible] యుంచుము. కావననే ఋగ్వేదాంతర్గతమందలి [illegible] నన్న దేశమునకు ఉత్తరముగా వారిలు [illegible] సంస్కృతి [illegible] గానవచ్చును. [illegible] అర్ధ [illegible] సంప్రదాయకర్తలు [illegible] [illegible] కలుగదు. [illegible] యారణ్యకము ఐత్రేయబ్రాహ్మణములో [illegible] [illegible] ప్రస్తావించుచున్నది. [illegible] పుండ్రాకాదులలో [illegible] [illegible] [illegible] సంస్కృతమున "అంధ్రా" అని [illegible] వచనాంతపదము దేశవాచకముగాఁ [illegible] వది.3 అంధ్రులకు నివాసమయిన జనపదము [illegible] మున " అంధ్రాః " అని [illegible] దేశవాచక మగుట పాణినియాదులు [illegible] ప్రయోగమే యంధ్రు లనెడి యొక [illegible] దేశమున నున్నట్లును వారివలన దేశమున కంధ్ర మను పేరు వచ్చినట్లును ప్రబలసాక్ష్య మిచ్చుచున్నది. మఱియు మహాభారతమున సభాపర్వమున సహదేవుని దక్షిణదిగ్విజయసందర్భమునందును, ఆరణ్యపర్వములో శ్రీకృష్ణుఁడు ధర్మరాజు నూఱడించు కట్టునను భీష్మ పర్వ మందలి దక్షిణదేశరాజ్యప్రశస్తిని గూడ " అంధ్రాః " అనెడి ద్విపరా [illegible] వచనాంత దేశవాచకము [illegible] [illegible] నివాస మయిన యంధ్రదేశమునకు రాజనెడి [illegible] మయిన యంధ్రప్రయోగము గూడ ఉంధ్ర [illegible] [illegible] [illegible] [illegible] ప్రయోగము [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆంధ్ర [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గాని పేరు [illegible] మాత్రము [illegible] [illegible] [illegible] [illegible] భాష గాంధ్రభాష [illegible] [illegible] నామాంతరము [illegible] [illegible] లోవించుము.

---

1 తవితేఽంధ్రాః పుండ్రాశ్శబరాః పుళిందా మూతిబా ... [illegible] [illegible]

2 తథైవాంధ్రాశ్చ పుండ్రాశ్చ చోళాన్ పాండ్యాన్ సకేరళాన్

3 అంధ్రాణాం నివాసో జనపదః అంధ్రాః జనపదేలుప్ అష్టాధ్యాయి 4-2-81 టు. [illegible] వచనే 1-2-51

4 అంధ్రాణాం నివాసో జనపదః అంధ్రాః ద్వ్యఞ్మగధకలింగసూరమసాదణ్ (తస్యరాజన్యపి) 4-1-170 అంధ్రాణాం రాజా ఆంధ్రః తద్రాజస్య బహుషు తేనైవాస్త్రియాం 2-4-62 తదన్తకృతే బహుత్వే అంధ్రాః (రాజానః)

5 అంధ్రసంజ్ఞగలవా రార్యులే యనియు, వారివలననే యందలి ప్రాచీను లయిన యనార్యులకుఁ గూడ నాంధ్రవ్యవహారము వచ్చిన దనియు దోఁచుచున్నది.

త్రిలింగ భాష

మన దేశమునకుఁ ద్రిలింగ మనెడి సంజ్ఞ యుండుటచే మన భాషకుఁ గూడ నదే పేరు గలిగిన దనుట నిక్కము. దేశమున కీపే రెప్పుడు గలిగెనదో, సరిగాఁ జెప్ప [illegible] వనము గా [illegible] సం [illegible] హా [illegible] గొన్ని [illegible] ప్రక్షిప్తమే [illegible] యూహా [illegible] నచ్చిన భాగముల నొక్కఁ బ్రక్షిప్తము లని త్రోసివేయుటయు గొన్ని పురాణముల కాలమును గూర్చి తాము భ్రాంతిపడి లోకమును భ్రమపెట్టుటయు మాత్రము యుక్తముగాఁ దోఁచదు. మన భాషలో సత్ గ్రంథములు వ్రాసిన మొదటికవి నన్నయభట్టారకుఁ డని కదా యింతవఱకుఁ దెలిసినది! పదునొకండవ శతాబ్దిపూర్వభాగములోనివాఁ డగు నతఁడు భారతావతారికలో "విపులశబ్దశాసను సంహితాభ్యాసు బ్రహ్మాండాది నానాపురాణ విజ్ఞాననిరతు" అని తాను జదివిన బహుపురాణములలో బ్రహ్మాండపురాణమును బ్రధానముగాఁ బ్రశంసించియుండగాఁ దీనిం జూచియో చూడకయో బ్రహ్మాండపురాణము నన్నయభట్టు కాలమునకో తరువాతనో రచియింపఁబడిన నవీనగ్రంథ మనెడి యాశయము నొకరు ప్రకటించినట్లు కనఁబడుచున్నది. రాజనరేంద్రుని కోరికచే భారతము రచియింపఁబూనిన నన్నయ తాను బఠించిన వానిలో భారతముతో సరివచ్చునది బ్రహ్మాండ మనెడి తన యభిప్రాయమును దెలుపుటకుఁగాఁ బోలుఁ దొలుత దానిని వర్ణించెను. దానం జేసి యది యాతని నాఁటికే మిక్కిలి ప్రాచీన మయిన దని తెలియుచుండఁగా నిఁక మనము పైవారి వ్రాఁతను విమర్శింపఁ బని యేమి?

1 ఆబ్రహ్మాండపురాణములో శ్రీశైలభీమకాళేశమహేంద్రగిరిసంయుతమైన యాంధ్రక్షేత్రము త్రిలింగ సంజ్ఞచే విఖ్యాత మగుచున్న దని వర్ణింపఁబడినది. మఱియు—

2 స్కాందపురాణములో నిందలి ప్రజలు త్రైలింగు లని పేర్కొనఁబడిరి. ఇంక నిక్కడ నీదేశభాషను త్రిలింగనామమున వ్యవహరించుట విదితమే కావున మన దేశమునకును, భాషకును త్రిలింగసంజ్ఞ మున్నే యున్న దనుట కీప్రమాణములే చాలును.

మన యార్యు లిక్కడి కరుదెంచునప్పటికే శ్రీశైలకాళేశ్వర దాక్షారామములు శివక్షేత్రములుగా నున్నవో లేక వారు వచ్చి వీని నిట్టి పుణ్యక్షేత్రములను గావించిరో యూహింప నవకాశము చాలదు. కాని యెట్లయిన దైవభక్తియు విగ్రహారాధనమును సహజగుణములుగాఁ గలిగిన యార్యులే తాము నివసించియున్న యీదేశము శివలింగత్రయంబున నతిపవిత్రమాయినదిగా భావించియు, గంజాము మండలమునందలి మహేంద్రగిరియందున్న మూఁడు లింగములును దక్షిణప్రదేశములతోఁ గూడిన యాంధ్రదేశమున కెల్లయెల్లలుగా నుండునని యూహించియు, స్థూలారుంధతీన్యాయంబున నీదేశ త్రిలింగ మనెడి నామాంతర మిడి యుందు రని భావింపవచ్చును. దేశమును బట్టి భాషకుఁ గలిగిన యీత్రిలింగ మనెడి సంజ్ఞ నుండియే "తెలుఁగు" అను పదము పుట్టిన దనియు; నదియే క్రమముగాఁ దెనుఁగయ్యె ననియు విన్నకోట పెద్దనార్యుఁడు కావ్యాలంకారచూడామణిలో నీక్రిందివిధముగాఁ జెప్పియున్నాఁడు.

(సశేషము)

---

1 శ్రీశైలభీమ కాళేశ మహేంద్ర గిరి సంయుతం ప్రాకారం సుమహత్కృత్వా త్రీణిద్వారాణి చాకరోత్।… అసస్త్రత్రమునిభిర్యుతో గోదావరీతటే…తత్కాలప్రభృతి క్షేత్రం త్రిలింగమితి విశ్రుతం…

2 కర్ణాటాశ్చైవ త్రైలింగా ఘూర్జరా రాష్ట్రవాసినః—

అఖిలభారత గ్రంథాలయ [illegible]

[న్యాపతి సుబ్బారావు పంతులుగారి అధ్యక్షోపన్యాసము]

మన రాజధానియందు గ్రంథాలయ [illegible] ను [illegible] శ్రీ [illegible] గారు [illegible] 1919 లో [illegible] గారి అధ్యక్షత [illegible] ... ఉద్యమములో ప్రవేశ [illegible] ... ఈ ఉద్యమము యొక్క ఉద్దేశ్యము ప్రజలకు [illegible] యని అందరును తెలిసికొనవలెను. స్త్రీపురుషులకును, [illegible] పిల్లలకు అన్ని [illegible] వారికిని ఉపయోగించునట్లు గ్రంథాలయములు సుప్రసిద్ధముగ చేయవలెను. అట్లు చేయుటకు ప్రయత్నింపవలెను. గ్రంథాలయమే గొప్పదగు విద్యాలయము. ఇప్పటివరకు [illegible] జ్ఞానము, పూర్వులు గడించిన జ్ఞానము గ్రంథములందు కేంద్రీకృతమై యున్నది. కొంతకాలమైన, పుస్తక భాండాగారములలో గొప్పదగు [illegible] కలసియుండవలెను. తరతరములనుండి సంపాదింపబడిన మన పెద్దల జ్ఞానమునకు మనమే వారసులము దానిని మనము వినియోగించుకొననిచో అది మనతప్పు. మనతోడివారందరకును విద్యాగంధమును వెదజల్లి ప్రబోధమునకు కలిగించి వికాసము కలుగజేయుట మనవిధి.

ఈ యుద్యమమును పాశ్చాత్యులు అత్యుత్సాహముతో నడుపుచున్నారు. పాశ్చాత్యదేశములందు ప్రతిపల్లెయందును ఈ యుద్యమమే. గ్రంథాలయములన్న పుస్తకములు ఒకమూలబడియుండు స్థానములను కాలము పోయినది. అవి బుద్ధి వికాసమునకు జాతీయజీవనమునకు ఆకరములైనవి. ప్రతిదేశములో ను మాదేశములో గొప్ప పుస్తకభాండాగారము [illegible] ... 2000000 పుస్తకము లున్నవి. [illegible] 5000000 [illegible] 250000 [illegible] ... 1 [illegible] ... 1910 లో ఇంగ్లాండునందు 20000 మంది పుస్తకములు [illegible] ... 29 [illegible] 41 మంది స్త్రీలు. ఇందులో [illegible] 48 మంది 20 సంవత్సరముల [illegible] 22 నుండి 20 [illegible] ... ఇంతేకాక [illegible] వీరు 6000000 పుస్తకములను కొనిపోవుదురు.

యునైటెడ్ స్టేట్సు

లో పుస్తకభాండాగారములను నెలకొల్పుట [illegible] శాస్త్రీయపద్ధతి [illegible] ఇప్పుడిదొక [illegible] ఎంతో [illegible]. యునైటెడ్ స్టేట్సులో [illegible] సంఘములందు గ్రంథాలయములు లేని ప్రదేశము ప్రపంచములో ఇంకొకటి లేదు: కొన్ని రాజ్యములయందు అనేకములు కొంతమంది వ్యక్తులను నియమించి స్థానిక గ్రంథాలయ భాండాగారములను స్థాపించి ప్రోత్సహించుటకుల చేసిరి. ముఖ్యముగ ఇది పట్టణములందును, గ్రామములందును జరుగును. ప్రభుత్వము [illegible] కొంత వికాసమునుగూడ ఇచ్చు

టి కధికారమున్నది. ప్రాచీన పుస్తక భాండాగారములే గాక సందేహము నివారణ జేసికొనుటకు కొన్ని గ్రంథాలయములున్నవి. ఎలువిద్యు గ్రంథాలయము లున్నవి. ఎన్నియో గ్రంథాలయములున్నవి. మరియు, న్యాయశాస్త్రము, పురాతన వస్తుపరిశోధనము వైద్యము, ప్రకృతిశాస్త్రము మున్నగు విషయముల నన్నిటిని తెలిసికొనుటకు వీలగు గ్రంథాలయములు గలవు.

ఈయుద్యమమును వ్యాపింపజేయుటకు ప్రత్యేక సంఘములుగలవు. గ్రంథాలయములందు సహాయులను పనిజేయువారిని పరీక్షించి పట్టముల నొసగెదరు. గ్రంథాలయములను గూర్చి ఎన్నియో పత్రికలున్నవి. ఈయుద్యమము శీఘ్రముగ వ్యాపించుచున్నది. ముఖ్యోద్దేశ్యము ఉపన్యాసములు, ప్రదర్శనములు, వినోదములు, సఫలమూలముగా జ్ఞానమును పెద గల్గుటయే

పాశ్చాత్యదేశములందీయుద్యమ వ్యాపకమును గాంచితిమేని మన మెంత వెనుక బడినారమో గ్రహింపగలము.

పూర్వము మన గ్రంథములన్నియు వ్రాతలోనే యుండెను. తక్షశిల నలంద విక్రమశిలం ఓదంతపురి విశ్వవిద్యాలయములకు చేరియుండెను. ఆసియా ఖండమునుండి విక్రమశిలకు, ఓదంతపురికి చాలమంది పోవుచుండెడివారు. ఇవిగాక మఠపీఠములందును దేవాలయము లందును గ్రంథాలయము లుండెడివి. ఇందులో ముఖ్యముగా వేదాంత తత్వమును మతవిషయములను గూర్చి వ్రాసిరి. లోకులు గూడ కొందరు గ్రంథాలయములను స్థాపించిరి. ప్రభువులచే పోషింపబడు గ్రంథాలయములలో తంజావూరు గ్రంథాలయము ఇంతను పేరు గాంచుచున్నది. అమూల్యగ్రంథము లెన్నియో ఇందుగలవు. ఇందులో కొన్నిగ్రంథముల పేర్లు మనకు తెలియనే తెలియవు. 17, 18 శతాబ్దముల ఆంధ్రవచన వాఙ్మయము ఇంతవరకు మనకు తెలియవు.

ఆధునికపద్ధతుల నవలంబించి తనరాజ్యములో గ్రంథాలయములను స్థాపించినవారిలో మొదటివారు బరోడాగయిక్వారుగారు. ఆయన కేంద్ర గ్రంథాలయమును, జిల్లాగ్రంథాలయములను, గ్రామగ్రంథాలయములను, సంచారక గ్రంథాలయములను స్త్రీలకును పిల్లలకును ప్రత్యేకభాగములను ఏర్పాటు జేసిరి. మనము గూడ ఈప్రాంతములందు వుంచి ప్రారంభమును జేసినారము. కాని అనధికారవిధానము ననుసరించితిమి. నాళము కృష్ణారావుగారు ఆయన మిత్రులును గలసి 20 ఏండ్లకు పూర్వము రాజమహేంద్రవరమున స్థాపించిన గౌతమీ గ్రంథాలయ మున్నది. అందులో 15000 సంపుటము లున్నవి. 400 మంది సభ్యులున్నారు ఇందులో 50మంది స్త్రీలు గ్రంథములను ఉపయోగించుకొనుచున్నారు. మొన్న శ్రీ కే. వి. ఎస్ రామనంద్రరావుగారి ధర్మమాయని 6000 రూప్యములను గ్రంథములను కొనుటకు విరాళము నొసగిరి. ఇచట కాకినాడలో శ్రీ శ్రీ పోలవరం జమీందారు కొచ్చెర్లకోట ఆర్. వి. కృష్ణారావు బహదరుగారు దానము చేసినగొప్ప గ్రంథాలయమున్నది శ్రీ శ్రీ చెలికాని లచ్చారావుగారు ఆంధ్రపరిశోధకమండలి అను ప్రాచీన ప్రతుల గ్రంథాలయమును స్థాపించిరి. వీరు ఒక పత్రికను గూడ ప్రకటించిరి. అందులో ఇదివరకు పైకి రాని గ్రంథము లన్నిటిని గూర్చి వ్రాయుచున్నారు. ఈ గ్రంథాలయములో తెలుగు సంస్కృత గ్రంథము లెన్నియో గలవు. జిల్లా గ్రంథాలయములకు వావిళ్ల రామస్వామిశాస్త్రి కొమాళ్లు తమదగ్గర ప్రకటింపబడిన గ్రంథము లెన్నిటినో దానము చేసినందుల కెంతయు నభినంద్యులు. 1911లో ఆంధ్రదేశగ్రంథాలయసంఘము స్థాపింపబడెను. బెజవాడలో కేంద్రగ్రంథాలయము స్థాపింపబడెను. దీనిని రామమోహన గ్రంథాలయ మనెదరు. తెలుగుదేశమున గ్రంథాలయోద్యమమును స్థాపించుటయే దీని యుద్దేశ్యము. ఈయుద్యమము ప్రజలలో ప్రాకుటకు మన మిత్రులు బెజవాడలో మాసపత్రికను ఆంధ్రమున ప్రకటించుచున్నారు. వివిధ తరగతుల ప్రజలకు అనేకశాఖల నేర్పరచిరి. దీనివలన గ్రంథాలయలాభములను తెలియజేయుచున్నారు. తెలుగుదేశములో చాలచోట్ల గ్రంథాలయములను స్థాపించుచున్నారు. ఈప్రదర్శనము చిన్నదే అయినను ఉద్యమము గొప్పను జూపుచున్నది. ఈయుద్యమమును మీరందరును గ్రహించి గ్రామములందును, పట్టణములందు గ్రంథాలయములను స్థాపించుడని కోరుచున్నాను.

(ఆంధ్రపత్రిక)

అఖిలభారత మహిళామహాసభ

[శ్రీమతి [illegible] లక్ష్మీనరసమాంబగారి స్వాగతోపన్యాసము]

అఖిలభారతవాసినులగు సోదరీమణులారా! ప్రియ సహోదరీ రత్నములారా!

ఈ సంవత్సరము మా యాంధ్రదేశమునకు—అందును ముఖ్యముగ మా కాకినాడపట్టణమునకు, పవిత్రాత్ములగు మిమ్ములందరను ఆహ్వానింపగల మహాభాగ్యము [illegible]లకు మాకుఁ [illegible]చున్న యానందం [illegible] క్రియలచేతను వెల్లడింపజాలము. మేము అత్యల్పకాలములో—కొలదిమంది ప్రయత్నముతో—[illegible] మే మొనరించిన [illegible] స్వాగతము, ఒకవేళ మన [illegible]లో [illegible] [illegible] మున్నది. మా స్వాగతము [illegible] గాక [illegible] కూడ [illegible]నదియు నై యున్నది. ఎట్లన? అంగ వంగ [illegible] సౌరాష్ట్రాది దేశములనుండి [illegible] యాంధ్రసోదరీబృంద [illegible] సంవాదము చేయవలసి యున్నది. [illegible] [illegible] వేచియున్నారు. కావున [illegible]లకు మా భాగ[illegible] [illegible] మా లోపము [illegible] మా భక్తిలేశమునే స్వీకరింతురని నమ్ముచున్నాము.

పరమపావనియగు సీతామహాదేవియెడ నపచార మొనరించి శ్రీరామబాణధాటి కోర్వఁజాలక జగంబులెల్లం దిరిగి ఎచ్చటను శరణము గానక తిరుగ శ్రీరామచంద్రుని చరణారవిందములు శరణము [illegible] పరమభక్తాగ్రేసరుఁడై వాసిగాంచిన కాకాసురుని నివాసస్థానమనియుఁ గావుననే దీనికిఁ గాకపురము (కాకినాడ) అను నామము వచ్చినదనియుఁ బెద్దలు చెప్పుచున్నారు. ఇచ్చటకు మూడుక్రోశముల దూరమున నున్న కురంగేశ్వరపురము (కోరంగి) కడ మారీచునకు శ్రీరామచంద్రుఁడు ముక్తి నిచ్చెనని చెప్పుదురు. ఈమండలమునందే పట్టిసాల రామగిరి భద్రాచలము లోనగు రామునివాసస్థలములు కానవచ్చుచున్నవి. ఇది తొల్లి దండకారణ్యమగుటను, శ్రీరాముఁడు దండకారణ్యములో సంచరించియున్నట్లు శ్రీమద్రామాయణము చెప్పుచుండుటను, ఈమండలములోని పుణ్యక్షేత్రములు [illegible] వారి [illegible]ముచే పవిత్రములైనట్లు పురాతనగాథలుండుటను సీతారాము[illegible] సంచారముచే పవిత్రమైనది. ఈ [illegible] [illegible]పడినది. అతి గాక పాండవులు [illegible] చేసిన [illegible] [illegible]. ఇచటి [illegible] [illegible]ము [illegible]. పాండవులిచట సంచరించు [illegible] [illegible] [illegible] చే [illegible] చుండెను. శ్రీకృష్ణపరమాత్ముఁ డచట కేతెంచి [illegible] పాండవులు ద్రౌపదితోఁ [illegible] ములు [illegible] కగునని యుపదేశించెను. [illegible] పంచు మగల కెట్టి [illegible]. అది [illegible] [illegible] చెప్పుదురు. ఇచటికి అత్యల్పదూరమునకే పాండవుల మెట్టకలదు. కావున నీప్రదేశము రామాయణభారత పుణ్య స్త్రీపురుషులు మెట్టిన పుణ్యభూమియై యున్నది. ప్రాచీనకాలమునుండి యీ పవిత్రత యుండగా నవీనముగా గూడ దీనికిఁ [illegible] పవిత్రత [illegible] యీమహాసభకు [illegible] నిపుడేర్పడినది. ప్రాచీనభారతవీరులగు సీతారాములయు ద్రౌపదీధర్మజాదులయు పాదధూళిచేఁ బవిత్రమైన స్థానము దేశోద్ధరణార్థమై తమ [illegible]ములను ధారవోయుచున్న పుణ్యదంపతులగు శ్రీకస్తూరీబాయి గాంధుల పాదధూళిచేఁ బవిత్రమై [illegible] దగిన మహత్తును సంపాదింపగలిగినది. శ్రీకస్తూరీ పరి

కుల మిళితముగా ధీవాక్సౌరభము లిప్పటికి సీతావ్రతు రాత్రులు వెదజల్లుచు నూతనోద్యమోద్భవము మఱిమఱి గావించుచున్నది. ఇట్టి మహావీర సంచారపూరితమయి యున్న యీ భరతదేశమందు దేశాభివృద్ధి విషయములం గూర్చి విమర్శింపనెంచి గౌరవించు భాగ్యము మాకు గలిగినందులకు మేమెంతయు సంతసించుచున్నాము. విదుషీమణులారా! నేడు మనము నిర్వహింపవలసిన దివ్య కార్యము మహావీరైకసాధ్యమగు ఘనకార్యము. ఇట్టి గుర్తర కార్యములో స్త్రీల మగు మనము ప్రవేశింపవచ్చునా యనునది మొదటి ప్రశ్నము. ఈ సందేహము మన సోదరీమణులలో నొకరికైన గలుగుటయే గాక సోదరులలో కొందఱికి గూడ గల్గవచ్చును. కావున నిందుం గూర్చి కొన్ని విషయముల పూర్వోక్తులు మనవి చేసికొనుచున్నదానను. ఆర్యనారీమణులారా! మానవులలో—లోకవ్యవహారము యథాధర్మముగా సాగిపోవుచున్న ధర్మకాలమున మన మబలలమే, కాని కలికాలము వ్యాపించి ధర్మము కుంటి నావలలకు గూడ మానభంగము తటస్థించు దుష్కర దినములు సంప్రాప్తము లైనప్పుడు మన మబలలము గాము. మన పూర్వ పురంధ్రులు శౌర్యస్థైర్యములతో నిట్టి యిక్కట్టులనైన దాటగలిగిరి. మహావీరులతో ఘోరయుద్ధముల జేసి యశస్సును సంపాదించిరి. భర్తల దేశపరిపాలన మొనరించి కీర్తిగడించిరి. రాజకీయవ్యాపారములలో తోడ్పడు కలిగించుకొని పురుషులకు ప్రోత్సాహకరముగ నుండునట్లు రాజధర్మ సంభాషణము లొనర్చి ప్రఖ్యాతివహించిరి. సీతామహాదేవి శ్రీరామచంద్రులతో రాజకీయసంబంధమై చేసిన సంవాదము రామాయణమునందు సుప్రసిద్ధమై యున్నది. ద్రౌపది పాండవులకు రాజకీయములైన యనేక దేశముల సేవలు గావించినట్లు భారతమువలన స్పష్టమగుచున్నది. చరిత్రకాలమునందు నిటీవలికాలమునను రాజకీయ జ్ఞానధురంధరలగు స్త్రీలచరిత్రములు [illegible] రత్నమాల [illegible] గ్రంథము [illegible]

వెల్లడి బోధపరచుచునే యున్నవి. గణికీర్తనధాత్రి ధర్మము గురించి చర్చించ ధీశక్తి గల్గి ప్రచారము చందు కీర్తిదాతృత్వము ఉదయింపజేయవు. ఇట్టి యుదాహరణము లనేకములు గలవు. అధునాతనమున్న ధర్మముల నుద్ధరించుట కబలలే కారణభూతురాండ్రగుచు వచ్చిరి. కృతయుగమున రేణుక, త్రేతాయుగమున సీత, ద్వాపరమున పాంచాలి, ధర్మసంస్థాపనమునకు కారణభూతురాండ్రైరి. ఆపత్కాలము తటస్థించినప్పుడు భారతనారీమణులు రాజకీయవ్యాపారములలో న్యాయధర్మవిరుద్ధముగాని జోక్యమును గలిగించుకొనుట క్రొత్తగాదను సంగతి మీకెల్లరకు పైయుదాహరణములవలన విశదమగుచునే యున్నది. పూర్వకాలమునందు రాణివాసపాంచాలి వస్త్రాపహరణ ఘోరాధికము తటస్థించి మానవతీమణీమానభంగము మొదలగు నాపత్కాలమిప్పుడును సంభవించవని చెప్పుకొనవలసి వచ్చినందులకు జాల బరితాపమగుచున్నది. ఏకాలోపము వలననైన నేమి మనదేశములో స్త్రీల కిట్టి విపత్తులు తటస్థములగుచున్నవి. నేడక్కడనైనను రేపిక్కడనే గావచ్చును. కావున నిది స్త్రీల కాపత్కాలము. ఆ హేతువుచే మనముగూడ నేడు రాజకీయ వ్యవహారములలో జోక్యము గల్గించుకొనవలసిన యవసరము గల్గినది. సంసారరథము గమ్యస్థానమునకు చేరుటకు స్త్రీపురుష నామక చక్రము లత్యవసరములు. ఈ చక్రములో పురుషచక్రములు ముందు నడచుచుండుటయు వాని ననుసరించి స్త్రీచక్రములు వెనుక నడచుచుండుటయు ధర్మమని ప్రాచీనచరిత్రములు ఘోషించుచున్నవి. కావున పురుష లావణ్య రీతి మతాచార రాజధర్మవిషయ కోద్యమములలో స్త్రీలు తమ కుచితముగ పాల్గొనకుండిన సంఘమున కెన్నటికిని కార్యసిద్ధి కానేరదు. ఆ హేతువుచేతనే గూడ మనము పురుషులచేయు దేశోద్ధరణ కార్యములలో మనకు స్త్రీల [illegible] వనము [illegible] [illegible] [illegible]

పెద్దలు మనకుఁ బాతివ్రత్యమను మహాధర్మమును బో
ధించియున్నారు. పాతివ్రత్యము మనకు సర్వశ్రేయో
సాధకము. దానిని సాధించినందు వలన మనము స
మస్తశ్రేష్ఠలను సంపాదించుకొనఁగలము. పురుషులకుఁ
దోడునీడగా నుండఁగలము. మన తొల్లింటి యౌన్న
త్యమును సంపాదించుకొనఁగలము. పాతివ్రత్యమే మ
న దేశ స్త్రీలకనాదిభూషణమై యున్నది. దీనిమూల
ముగా మన పూర్వనారీమణు లఖండమహిమాన్వితలై
విరాజిల్లిరి. ఈపాతివ్రత్యమహిమమువలనే అనసూయ,
సీత, సావిత్రిలోనగు సాధ్వీలలామలు లోకాతీత ప్ర
ఖ్యాతి గాంచి దేశమునకుఁ బేరుఁదెచ్చిరి. ఇట్టి మన
స్వజాతీయౌన్నత్యమును స్వదేశౌన్నత్యమును సాధిం
చుటకు మనము సకలవిధముల ప్రయత్నింపవల
యును. ఇట్టి ప్రయత్నములలోఁ బ్రథమగణ్యమైనది
జాతీయవిద్యాభివృద్ధినిగూర్చిన ప్రయత్నము.

దురదృష్టవశమునను అదృష్టవశమునను కాని
భరతఖండములో మన విద్యాభ్యాసము ప్రస్తుతము
చాల హీనస్థితిలో నున్నది. దురదృష్టమే అందురేని
'విద్యావిహీనః పశుః' అని ప్రాజ్ఞులు చెప్పుచున్నారు.
పశుప్రాయులకన్న హేయమైనది మరియొకటి లేదు
గదా! పురుషులు విద్యావిహీనులవఁగా స్త్రీలు వి
ద్యావిహీనలై యుండుట యభివృద్ధిమార్గమున కెంత
యు భంగకరము. అదృష్టవశమున నన నేలయందురేని
నవీనవిద్యాభ్యాసపద్ధతి మన సంఘమునకు లేకపోవు
టయే యొక యదృష్టముగా నెన్నఁబడవలసియున్నది.
ప్రస్తుత కాలమునందలి నవీనవిద్యాభ్యాసపద్ధతి దా
స్యమును బురికొల్పుచున్న దనియు దేశానర్థదాయక
ముగా నున్నదనియు మహాత్మాగాంధి మున్నగు ప్రా
జ్ఞులు మరిమరి వక్కాణించుచున్నారు. ఇట్టి విద్యా
భ్యాసపద్ధతిచే దేశాభిమానశూన్యులు గల్గుచున్నారని
జనవాక్యము వినఁబడుచున్నారో, అట్టిపద్ధతియే మనను
గల్గినచో మనసంఘము స్త్రీలతో నానారూపములు లేక
చెడిపోయెడిది. అట్టి విద్యాభ్యాసపద్ధతులవలన గల్గిన
వైపరీత్యము మనకుఁ గలుగక మునుపటివలెనే మనధర్మ
మింకను కొంచెమైనను కాపాడఁబడి నిలచియున్నది.
ఇట్లనుటచే నవీనవిద్యాభ్యాస సౌకర్యములు మనకు
వలదని తలంపవలదు. సకలవిద్యలు నేర్వవలెను.
ఇతర పారమార్థికములను నేర్పించి యందలి సారము
గ్రహించి విజ్ఞానమును వృద్ధిపొందించుకొనవలయును.
కాని మనకుఁ బ్రధానమైనది జాతీయవిద్య. మనభార
తజాతీయులకు పూర్వఋషులు వనములలోనుండి కృపఁ
జేసి మన బుద్ధులు వికసింపఁజేసి మనల నాగరకత
నందుఁ బ్రవర్తింపఁజేసి శ్రేష్ఠమైన గాంభీర్యదివ్య
గుణగణములు ప్రోదిచేసి మనసంఘమును ఎన్నఁదగిన
మానవసంఘములలో నగ్రగణ్యము జేసినది మన జా
తీయవిద్య. మన యార్యవనితలు సుఖశాంతిసౌభాగ్యము
సంపాదించి జ్ఞానమునకు నిలయమై నాగరకతా కా
ర్యాలమై పేరుపొందినది కాని సామాన్యమైనది కాదు.
ఇట్టి సంఘము మెచ్చఁదగినదగుటచే పూర్వము స్త్రీ
విద్యనిరాకరింపఁబడలేదు. స్త్రీవిద్య మన శాస్త్ర
ములు నిషేధించుట లేదు. విశేషించి వేదకాలమునుండి
యు వెన్నటివరకు నఖండపాండిత్యమంతిత లగు స్త్రీ
మణులెందరో యుండెడివారు. పూర్వమునుండియు
మనదేశమునకు వన్నెయును వాసియును గాక యఖండ
మహిమమును దెచ్చిన పతివ్రతాశిరోమణులకు గార్గి,
మైత్రేయి, అనసూయ, సీత, సావిత్రి, దమయంతి,
పాంచాలి, సరసవాణి, లీలావతి మున్నగు సతీమణు
లెట్టివిద్య నభ్యసించిరో యట్టి జాతీయవిద్య మనకవశ్య
ము గావలెను. ఇట్టి ప్రపంచమున సంప్రదాయ
మెరుఁగదగిన ప్రధానాంశము. ఇది లేకున్నచో మన
మే కార్యము నెరవేర్చుకొనుటకును సమర్థురాండ్రము
గాఁజాలము. కావున దీనిని బురికొల్పు విద్యా
భివృద్ధిలేక సభాభవనములలో నెన్ని సిద్ధాంతములఁ జేసిన
నేమి ప్రయోజనము? కావున ముందుగా జాతీయ
విద్యాభివృద్ధికై మన ముద్యమింప వలసియున్నది.
అందులకై జాతీయ స్త్రీవిద్యాలయములు దేశమునం

దంతిలను వెలనుండి నల్లోవ్వవలయును. ఇట్లువిద్యాభివృద్ధి యైనకొలఁది రాజకీయధర్మ పరిజ్ఞానమును మనలో వృద్ధికాగలదు. కాని పురుషులచేయు నుద్యమములంగని వాని యంధప్రాయముగా ననుసరించిన లాభములేదు. ప్రస్తుతకాలమునందలి పురుష మండలి రాజకీయవిషయములలో ముప్పదియొనిమిది వత్సరముల నుండి యఖండమగు కృషిజరుపుచున్నవారు. మన స్త్రీ మండలి కంతటి యనుభవము లేదు. కావున నిప్పటికి మన కర్తవ్యములగు సిద్ధాంతముల నేర్పఱచుకొనుచు నను ష్ఠవిషయములలోను మనజ్ఞానాభివృద్ధికై కడగు టవసరము.

పురుష సభలలో జేరుఁబడు తీర్మానములన్నిఁటిని మనము నైకొనుట గాని నిరసించుట గాని సాధ్యము గాదు. కావున నొకడ ప్రత్యేక మహిళాసభ లవసరములైనవి. అయినను అందఱకు సామాన్యమైనవి కొన్ని గలవు.

సామాన్యములలో ముఖ్యమైనది జాతీయవస్త్ర ధారణము. పురుషులవలెనే మనముగూడ బద్ధకంకణలమై ఖద్దరు ధరించుకొనుటకై తీర్మానము చేసికొనుటయే గాక తత్కార్య నిర్వహణదీక్ష వహింపవలసి యున్నది. ఈసందర్భములో స్త్రీలు కొంత వెనుకంజ వేయు చున్నట్లు చేతనే పురుషులు ఈదీక్షను సరిగా సాగించుకొనఁజాలకున్నారు. ఖద్దరు మోటుగానుండునని యు శిరీషకుసుమకోమలాంగులగు మనవారు దానిని ధరింపఁజాలమనియు సాధారణముగా సాకులు చెప్పి ఖద్దరుగట్టుకొనుటఁదప్పించుకొనుటకలదు. సోదరీమణులారా! మనము సీతకంటెను గోమలదేహములు కలవారము కాము. ఆమహాసాధ్వి మహారాజ పుత్రి— అనార్యచరిత్ర—అంతఃపురములలో హంసతూలికల మసలిన ప్రసవకోమలి, ఇట్టి తన్వంగియావనరమునందుట్టి యధర్మమును బోకడచి ధర్మమును స్థాపించుటకై కర్కశములగు నారచీరలఁ బదునాల్గేండ్లు కట్టినది. [illegible] మృద్వంగియు, మహారాజపుత్రియు. నను ద్రౌపది సైరంధ్రిగానుండి మోటుఖద్దరుధరించి కొంత కాలము కాలము గడపినను గాదించిన సంగతి మీకెల్లరకు విశదమే. ఇట్టి వేళల గాత్రచెల్లు నవరమునుపట్టి మోటుగుడ్డలఁగట్టుటకు వెనుదీయవచ్చునా మన మంతకంటెను సుకుమారలమా? మనమిప్పుడు ధరించు ఖద్దరు వస్త్రము లానాఁడు సీతామహాదేవి ధరించిన నారచీరలంతటి మోటుతనము గలవిగావుఁగదా! ఖద్దరు ధరించుటయందలి విశేషమును దెలిసికొని దానిధరించుమేని మన కేవిధమగు కష్టనష్టములు నుండఁజాలవు. ఖద్దరు అందమునకు లోపము దెచ్చునని యు మనము కొనవలసినది గాదు. శకుంతలను గూర్చి కాళిదాసుచేసిన యాక్రందివర్ణనము నాచెప్పు దానికిస్థిరపుణము చున్నది.

శ్లో॥ సరసిజమనువిద్ధం శైవలేనాపిరమ్యం మలినమపి హిమాంశోర్లక్ష్మలక్ష్మీం తనోతి। ఇయమధిక మనోజ్ఞా వల్కలేనాపితన్వీ కిమివహిమధురాణాం మండనం నాకృతీనాం॥

ఇవన్నియు నిటుండ జాతీయ వస్త్రధారణము వలన మనదేశమున కమితలాభము గల్గునని యర్థశాస్త్రవేత్తలు ఘోషించుచున్నారు. విదేశవస్త్రధారణముచే నేఁటేఁట ననేక కోట్లరూప్యములు మన దేశమునుండి పోవుచున్నవి. మనము ఖద్దరునే కట్టుదుమేని యాద్రవ్యమంతయు మనదేశమునందే నిలచి యుండి దేశదారిద్ర్యమును కొంతతొలఁగించి యుండును గదా! ఖద్దరు అన్నవస్త్రములులేక యల్లాడు మనదేశప్రజలకన్నవస్త్రములఁ గలిగింపఁజాలియున్నది. స్వదేశవస్త్రధారణము స్వరాజ్యప్రాప్తికి మూలకమని గాంధీమహాత్ముఁడు చెప్పిన దానిసారమిదియే. ఇట్టిస్థితిలో మనము దానిసఖ్యము వహింపుట యనుచితము. పురుషులకంటెఁ దీక్షసహనము మనకు హెచ్చుగానుండును. అట్టి సద్గుణముల మనము నూలు స్వయముగా వడకుటకు వినియోగింపవలయును. మన బాల్యమునందుఁగూడ నెక్కడఁ జూచినను రాట్నముల ధ్వనులు వినఁబడుచుండెడివి. ఇప్పుడు దేశ[illegible]

పాటుగను శాస్త్రప్రకారములతో టి పాటుగను అవలంబించిరని. అవి సముద్ధరింపఁబడవలెను. అప్పుడు గాని మనదేశ మున్నతి గనఁజాలదు. ప్రతి గృహిణి యింట రాట్నము పెట్టి నూలువడకుటకుఁ బ్రారంభింపవలయును. ఖద్దరు కట్టవలయును. ఇది మన యాభివృద్ధి మూలకము.

దేశమునందున్న యనాథలకు జీవనోపాధులు గల్గించు మార్గములలో రాట్నము మొదటిమార్గమై యున్నది. కావున వారి కిదివరకుఁ బ్రోత్సాహముఁ గల్గింపవలెను. పరిశుద్ధ జాతీయోద్యమ కేంద్ర బాలికా పాఠశాలలలో వారి నుపాధ్యాయులుగా నియమించిన శుభయశాంక మగును.

మనలో నిమ్నజాతులు చాలహీనస్థితిలో నికడచ్చి యున్నారు. పూర్వకాలమునందు వీరిస్థితి యింత హీనముగా లేదని మన చరిత్రములు చెప్పుచున్నవి. హరిశ్చంద్రునివంటి వీరబాహుని స్థితిగను లాలోచించుకొనినను శంకరునివంటి హీనజాతుల స్థితిగను లాలోచించుకొనినను మన కీసందర్భములో యథార్థము బోధపడఁగలదు. పూర్వ మీనిమ్నజాతులవారు కళలయందు దాటలేని యుండెడివారు. ప్రస్తుతము మనదేశోద్ధరణమున కేయర్థపి మూలాధారమని మనము తలంచుచున్నామో అట్టిరాట్నము వీరిచేతులలో విశేష విఖ్యాతినందుచుండెడిది. పూర్వము మాలమాలయకొక్క విధముగు నూలుండెడిది. అది యీనిమ్నజాతులు వడకెడిది. అది బట్టలకుఁ జాలశ్రేష్ఠముగ నుండెడిది. దానితో నేసినబట్టలను పాల్గువర్ణములవారును అస్పృశ్యములుగా నెంచక విశేషముగా గట్టుకొని నిమ్నజాతుల వారపనిలో సమితముగు ప్రోత్సాహమిచ్చెడివారు. ఇప్పుడండులయందు వారియందు జాలికలు | కలించినవి. ఈజాతులస్థితి యింతకుఁ బూర్వ మింత హీనముగా లేదని పాశ్చాత్యులుకూడ వ్రాసియున్నారు.

మనవారు వీరిసెప్పమును కేడదియుండ లేదు. సాంఘిక వ్యవహారములయందును మతవ్యవహారముల యందును వీరికి కూడఁ గట్టుకొనిరో ఎమ్ని చున్నారు. గ్రామోద్యోగులలోఁ "దలారి" "వెట్టి" యను నుద్యోగములు వీరియందే గలవు. పూర్వము 'తలారి' సామాన్యుఁడు కాఁడు. ఇప్పుడు పోలీసులు దూరించి దీంటినుచున్నామో యట్టివారు తలారు తలారులని పిలువఁబడుచుండెడివారు. కానఁ బూర్వ మీనిమ్నజాతుల వారెల్లరును దేశమున కెక్కువగ నుండెడివారు. మానవులయుగంలో భక్తిమార్గబోధకులగు రామానుజాచార్యులవారు వీరి భక్తిశ్రద్ధలఁ జెప్పి జ్ఞానము నొసంగు [illegible] శ్లో॥ "జాగ్రత్స్వప్నసుషుప్తిషు స్ఫుటతరా యా సంవిదుజ్జృంభతే
యా బ్రహ్మాది పిపీలికాంత తనుషు ప్రోతా జగత్సాక్షిణీ
సైవాహం న చ దృశ్యవస్తు ఇతి దృఢప్రజ్ఞాపి యస్యాస్తి చే
చ్చండాలోస్తు స తు ద్విజోస్తు గురురిత్యేషా మనీషా మమ॥"

అని దీనికన్న ప్రశంసించిరి శంకరులు. సమస్త జీవరాసులయందును సాక్షీభూతముగానున్న యాత్మయేది గలదో యదియే తాను నిశ్చయజ్ఞానముగల విజ్ఞుఁడు, చండాలుఁడైనను సరియే, బ్రాహ్మణుఁడైనను సరియే యాతని నేను గురువుగా భావించు చుందును. అని దీనితాత్పర్యము. వేదభాగమును బోధించి యిట్టి నిర్మలజ్ఞానము గల్గించునది యాత్మజ్ఞానము. శ్రీ గాంధి మహాత్ముఁడాత్మజ్ఞాన సంపన్నుఁడు — ఆత్మజ్ఞానముచే స్వార్థసిద్ధిని బొందఁ బ్రయత్నించుచున్న జ్ఞానసక్తి ముఁడు. శాంతమూర్తియనివాఁడు. అహింసాతత్త్వ ప్రచారకుఁడు. ఇట్టి యాత్మజ్ఞాని యస్పృశ్యతా నివారణమును బోధించు టాశ్చర్యముగాదు. శంకరుఁడు చెప్పినదియు నిదియే. వేదభాగమూలికులుగాని యాత్మజ్ఞాను లెల్లరు నిట్లే చెప్పుదురు. ఈసందర్భములో మనీషాపంచక మేమి చెప్పుచున్నదో కనుఁడు.

శ్లో॥ "కిం గంగాంబుని బింబితేంబరమణౌ చండాలవాటీపయః పూరేవాంతర మస్తి కాంచన ఘటీ మృత్కుంభయో ర్వాంబరే, ప్రత్యగ్వస్తుని ని స్తరంగ

సహజానాం దానవో నాంబుధా : ప్రోయం శ్వపచో యమిత్యపి మహాన్ కోయం విభేదభ్రమః॥" విమర్మలమైన గంగాజలముల యందును గలుషితములై యుండు చండాలవాటీజలములందును ప్రతిబింబించు సూర్యబింబము నందు భేదము లేనట్లే, బంగారు కుండలోను మట్టికుండలోను గల యాకాశమునకంతరము లేనట్లేని స్తరంగమై యుండు నాత్మజ్ఞానమందు — వీఁడు విప్రుఁడు వీఁడు చండాలుఁడను నను భేదములేదు. అని దీని భావము. ఇట్టివినిర్మలజ్ఞానమును లోకమునకు వెదజల్లి భేదమును తీసివేయుటకుఁ బ్రయత్నించుటకంటె నుత్తమకార్యము మరొకటుండఁ గలదా? అస్పృశ్యతను దొలఁగించుట కాంతధర్మములలో నొకటి. స్పృశ్యాస్పృశ్యులయందలి భేదములు దొలఁగించుటకు రెండుమార్గములు గలవు. — అస్పృశ్యులను స్పృశ్యులను గావించినను, స్పృశ్యుల నస్పృశ్యులఁ గావించినను ఈభేదము దొలఁగును.

అందు మొదటిది శ్లాఘనీయము, రెండవది హేయతరము, మొదటిదానిని జేయుబోము రెండవదానిని జేయుకుందుముగాక! మహాత్ముని తత్త్వమిదయే, దీనిని గ్రహించుట కార్యార్థికర్తవ్య మవసరము. గావున నేవస్వైహికాభివృద్ధినే చూచుకొనక యనంతమగు నాముష్మికము గలదనియు దానిని బొందుట కీయైహికము సాధనముగా నుండవలెననియు గ్రహించుకొని సర్వసమ్మతులు దేశలాభకారకములు నగు నైతికాంశముల బాగుగాఁ జర్చించి తగిన తీర్మానములు చేయుటకుఁ దగిన యేర్పాటులను గావించుటకు స్వాగతసంఘ విశాఖమణిని సభాధ్యక్షులుగా నేర్పాటు చేసికొని కార్యనిర్వహణము గావించుకొని కృతకృత్యత నందుదుముగాక! నేను మాయాహ్వానసంఘపక్షమున మరల విశాఖపట్టణమునకు హృదయపూర్వక స్వాగతమిచ్చుచున్నాను. ఈశ్వరుఁడు మనలఁ గటాక్షించుగాక! జయప్రదముగా జరుగుఁగాక! (ఆంధ్రపత్రిక)

వైశాఖపురీవార్ధిఘోషణము

[పి. అప్పలనరసింహముగారు]

సీ॥ ధీరగంభీరకుంభీరమీనగ్రాహ
వారిజలాంతర్విహారణములు
రంగదుత్తుంగతరంగభంగోద్భూత
శీతలమారుత పోతరుచులు
ఘనసారఘనసార ఘనఘనప్రోత్తుంగ
లాలితసికతావిశాలతటులు
కుందచందనహిమబృందధావళ్యశో
భావిపినోదగ్ర ఫేనతతులు
తే॥ గీ॥ గలిగి విరగంబు సాహిత్య గానశిల్ప
శాస్త్రములకెల్ల కీర్తి నోటని నాటుకొల్పి
జేసి సాహిత్యజనచిత్త తోషణంబు
కొనుచు వైశాఖపురవార్ధి ఘోషణంబు
సీ॥ మేలగు మీలు కాబేలులు ముత్తెముల్
రత్నంబులు లోకమ్ము వెలుంగుమండ
నురువొందు కెరటముల్ గుసగుసగ విరిగిన
తరి దోచు ధ్వని లోకమ్ము తరి దనర్చ
సొంపుమించుచు కపురంపు తెప్పలపోల్కి
సైకతస్థలు లోకమ్ము చక్కనెలుగ
చెల్లగహృదయముల్ వెల్లు రంజిల్లగ
జెల్లు చల్లని గాలు లుల్లసిల్ల
తే॥ గీ॥ శ్రోతజనువారి నైనను బ్రోత్సజేసి
బాసలను మించి తగ నుపన్యాస మిచ్చు
ఘనుగాలాపలను సుపన్యాసకుబలె
కొమరు వైశాఖపురవార్ధి ఘోషణంబు
సీ॥ ఏవంక జూచిన నావంక నాంగ్లేయ
కాంతలు గాలిషికార్ల చెలువు
ఏజాడ తిలకింప నాజాడ మోటర్ల
సైకిళ్ల బగ్గీల సౌష్ఠవంబు
ఏ కేళ బరికింప నాకేళ వనాంధ్ర
విద్యార్థుల సంప్రసంగాతిశయము
శ్రోత గణింప నా శ్రోత బహుళతో
దాతల గ్రంథభాండారచయము
తే॥ గీ॥ అన్ని సొబగుల కిప్పుడిన్ని యాకరంబు
వన్నెకెక్క మీరె మీసన్నిపాతంబురమున
హెచ్చరిక యొంచు మిగిలి చెక్కి తిమ్ముపగిది
కొమరు వైశాఖపురవార్ధి ఘోషణంబు

మఱచిపోవుచున్న జాతీయసమావేశములు

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ప్రబుద్ధాంధ్రా సంపాదకులు

శిథిలమైపోయిన జాతికి పునర్వికాసము గూర్చుటకు ఇప్పుడు ముందు చేయవలసిన పని సంస్కరణమా సముద్ధరణమా? యివి రెండును అవసరములనియే తోచుచున్నది. దేశమునకు తటస్థించిన దౌర్భాగ్యవశత పరిపూర్ణమైనప్పుడు ప్రజలు ఎన్నటికి సంస్కరణాపేక్ష లేని మంచి యాచారములను మఱచిపోవచ్చును. సముద్ధరణమే వానికి ముఖ్యమయినది. కొన్ని యాచారములను మఱచిపోవుటయే గాక యీకాలమున కవి పనికి రాకపోవచ్చును. వానివిషయమున సముద్ధరణమును, సంస్కరణమునుగూడ అవసరమగుచున్నది. ఆచరణమునందున్న యాచారములే కొన్ని యీకాలమునకు తగియుండకపోవచ్చును. వానిని సంస్కరింపవలెను.

ఆంధ్రజాతి నిన్న నేటిది గాదు కొన్ని సమయములయందు దీని తన ప్రతిభను భారతదేశమునందంతటను విఖ్యాతపఱచినది గాని సామాన్యమైనది గూడ గాదు. అయితే యిప్పటి యీ శైథిల్యమునకు కారణము జాతీయధర్మములును జాతీయాచారములును సంకుచితము లగుటయా? లేకున్న వానికి కాలవశమున తటస్థించిన వికృతియా?

ధర్మములును, ఆచారములును మంచివి గావని పూర్వపు సంఘసంస్కర్తలవలెనె నాయాంధ్రసోదరులెవ్వరును వాళ్లి విసర దని తలంచెదను. ఆంధ్రజాతి ఒక కాలమున మహోన్నతి నందుటకు ఏవి కారణములో అవి చెడ్డవి అగుట యెట్లు? అయితే జాతికి నేటి నికృష్టస్థితి యేల కలిగిన దనిన వాని యెడల దేశీయులకు పొడమిన ఔదాసీన్యమే కారణమని చెప్పెదను.

దేశమున అనేకాచారములు విలుప్తములైపోయినవి. అనేకములు విలుప్తప్రాయములై యున్నవి. మన చేతులతోడనే కొన్నిటిని జారవిడుచుచున్నాము. మఱియొక విధమున జాతియొక్క పునర్వికాసమును సాధించుటకు ఆంధ్రులు పూనుకొనినప్పుడు కొన్ని మంచి యాచారములు విస్మృతములై పోవుచుండుట ఆశ్చర్యకరముగా నున్నది.

ఈసందర్భమున నేను చిన్న జాతీయసమావేశములనుగుఱించి చెప్పెదను:: సంఘము కొంత విశాని కొని గడచిపోవుచున్న దనుటకు ఈసమావేశములయెడల పొడమిన ఔదాసీన్యము ప్రత్యక్షనిదర్శనమై యున్నది.

వైశాఖపూజ

వైశాఖమాసము వసంతఋతువుయొక్క ఉత్తరభాగము. మాధవుని సేవనమునకు ముఖ్యదినము లగు ఏకాదశుల మాత్రఫలములు వైశాఖమున మున్ముందుగా నుండును. చంపకవృక్షము వసంతఋతువు చాల మంచి సమయము. వీవనల వినియోగముగూడ అవసరమైన సమయము. అట్టి యీవైశాఖమాసమున ఎన్నియో పండుగల యేర్పడుచుండెడి యిన్నమొన్నటివఱకును ఇప్పుడు మనము మఱచిపోయిన వైశాఖపూజ దేశము లెల్లెడను చేయుచుండెడివారు. ప్రతియూరునందే గాక ప్రతిబ్రాహ్మణుని యింటియందును ప్రతిక్షత్రియుని యింటియందును, ప్రతివైశ్యుని యింటియందును, సరసమెఱిగిన ప్రతిశూద్రుని యింటియందును ఇది జరుగుచుండెడిది. ఇందులకై పొరుగూరి పెద్దమనుష్యులను గూడ పిలుచుకొనివచ్చెడివారు. బాల్యమున అనేకగా పదిపదునైదుసంవత్సరములకు పూర్వము నేను అనేకగ్రామములలో ఈవైశాఖపూజ చూచియున్నాను. దీనికి కుగ్రామము పట్టణము అను భేదము లేదు. ఇందులకు ముఖ్యములైన వీవనలు ఉసిరికను, దోసకాయ. మామిడిపండ్లు ఇంటింటికిని తెచ్చి యమ్ముచుండెడివారు. పందిరిగంధపుచెక్కలేని యిల్లు ద్వారములలో నుండనే యుండదు. ఎక్కడి కక్కడనే తాటాకులతోటలు కనిపించుచుండే యుండెడి కోటలూవరలు సరసమైన వె

లకు దొరకుచుండును. దేనికిని లోపములేదు; గాని శ్రద్ధయును, జాతీయాభిమానమునకును మాత్రము తీరని లోపము కాన్పించుచున్నది. ఒక్కొక్క వ్యక్తికి మంచిగంధ మలంది ఒక్కమాటు పన్నీరు, వీడిన చేతి కిచ్చి తాంబూలములో నుంచి ఘుమఘుమలాడు పసిఁడిమామిడిపండ్లు సమర్పించినపుడు పూజించినవారికిని, పూజింపబడినవారికిని గూడ కలిగెడుపరమానందపారవశ్యము మహోత్సవముల వర్ణనమునకుఁగూడ స్వాధీనము కాని విషయము. అట్టి యీ జాతీయసమావేశమును ఆంధ్రులు పూర్తిగా మఱచిపోవుట శోచనీయము.

వసంతమున ఈవైశాఖపూజ అయిన తరువాత ఆంధ్రులకు ఇంత మనోహరమైన జాతీయసమావేశము శరదృతువులో ఏర్పాటుచేఁబడినది. అదియే

వనభోజనము

ఉభయతారకమగు ఈసమావేశముకూడ మనము మఱచిపోవుట చాల అపకీర్తికరము. కార్తికమున శ్రీమన్నారాయణుఁడు క్షీరసాగరమునుండి వచ్చి మహాలక్ష్మితో గూడ ధాత్రీమూలమున (ఉసిరి చెట్టు మొదట) నివసించును. ఈమాసమున ఉసిరిచెట్టు మూలమున శ్రీలక్ష్మీనారాయణులను పూజించి స్త్రీపురుషులు ఊరుబైట నున్న తోటలలో చెట్లనీడలయందు సుఖాసీనులై ఆనందముతో భుజించుట మాని ఎన్ని దినము లయినది? ఎంత చక్కని సమావేశమును మనము మఱచిపోయినాము?

నాబాల్యమున వనభోజనము చేయని గ్రామము లేకుండెడిది. ఇరుగుపొరుగుగ్రామముల చిన్నపెద్దలను గూడ పిలుచుకొనివచ్చి పంక్తులలో చెట్లక్రింద శ్రీహరిసాన్నిధ్యము గాంచి అన్నము పెట్టుటకంటె ఆంధ్రులయొక్క గర్వమునకు వేఱే మూలము గలదా? అట్టి యీ ప్రకృష్టసమావేశము నిప్పుడు మఱచిపోయిన మనము "ఆంధ్రులము ముందంజవేయుచున్నా" మని గర్వపడుట యెందులకు?

కాలము తల్లక్రిందులుగా మాఱిపోవుచున్నట్లున్నది. శక్త్యనుసరించి చేయఁదగిన యీ మనోహర సమావేశములు విస్మృతములై పోవుచుండుట కంటె విచారకరవిషయము లేదు. కాకినాడనగరమున నిన్న మొన్న జరిగిన భారతదేశీయ మహాజనసభకు ధర్మనిర్ణయము చేయుటకు వచ్చెడి ప్రతినిధు లగు దేశబంధువులకు అన్నమును విక్రయింపక మృష్టాన్నమును పెట్టి ఆంధ్రుల అతిథిపూజావ్రతమును నిలుపవలసినదని రామదాసు దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు దేశీయులకు విన్నవించఁగా జాతీయోద్ధారకు లని ప్రసిద్ధివహించిన కొండా వేంకటప్పయ్యపంతులుగారు "ఈవ్రాఁతలను ఖండింపవలసిన" దని పత్రికలలో టెలిగ్రాములు ప్రకటించినారు. జాతీయోద్ధారకు లని పిలువఁబడువారే జాతియొక్క పవిత్రతను నిలుపఁదగిన నిలుపఁగల ఇట్టి మంచి సంకల్పములను త్రోసివేయఁబూనియున్నా రనుట ఆంధ్రులకు లజ్జాకారణము గాదా?

ఏది యెట్లయినను ఆంధ్రసోదరులు ఈరెండు జాతీయసమావేశములను పునరుద్ధరించి దేశమునకు మాంగళ్యమును సంఘటింపఁగోరెదను.

హిందూమతము—అప్పుడు—ఇప్పుడు

[ఆకుండి వేంకటశాస్త్రిగారు]

సృష్టిలో ప్రతికర్మయు (త్యాగరాజరచితమగు కృతికంటె) కృతి పాడిన పిమ్మట చేయఁబడు ముక్తాయింపువలె కాలగతి యను శాసనమునకు లోఁబడి జరుగుచున్నది. ఈకాలగతి ననుసరించియే సూర్యుఁ డాకాశమున తిరుగుచున్నాఁడు. భాగ్యమును మనుజులకు ప్రసాదించు నక్షత్రాదిగ్రహములును చరించుచున్నవి. ఒకానొక కాలమున హిందూదేశాకాశమున జ్ఞానము విభూతి (నాగరకత) రూపకభానుదేవ్యు

జ్వాలముగను. దగ్ధిరీత్యప్రథమోదయ ఉచ్ఛ్రితినే వెలింగెను. ఈభానుడే—నాగరికజ్ఞాన చక్షువులతో కలిసియుండిన గ్రహాను రీతిగ కాలగతి ననుసరించి మాయనో యన్నట్లు యీభానుడును క్రమముగా పశ్చిమ భాగమునకు జరుగ నారంభించెను. ఈభానుడు క్రమముగా పరిపూర్ణ అస్సీరియా దాటి యింకను పశ్చిమమునకే పోయెను. ఈ ప్రుగశస్థు లీభానుని తమ దేశములను పైకెత్తి యత్యాగపాటుతో చూచిరి. గ్రీసు దేశస్థులును యీభానుని గమంగొనిరి. మాధ్యాహ్నిక భానుని తీక్ష్ణతనో వెలుంగు యీజ్ఞానభానుని రోమక దేశము(Rome)వారు కమంగొనిరి. అంత యీ సూర్యప్రభ నేజర్మనీ(ఫ్రాన్స్). స్పెయిన్ దేశములు మేల్కొనగల్గెను. కవ కిరణమాలపు గంపెమార్గముని ధగధగప్రభలచే ఆంగ్లేయదేశస్థుల కన్నులు మిరిమిట్లు గొల్పబడెను. అంతటితో గాముదాగవా? ఓ! ఇకను పశ్చిమమునకే(West ward ho!) అమెరికాపైనహా ప్రకిరణుడు తన కిరణజాలమును ప్రసరింపజేసి లక్ష్మీవిలాసముగా వొనర్చెను. అమెరికా సంయుక్త రాష్ట్రములకు తూర్పుదిశనున్న న్యూయార్కునగరము వరకును వచ్చి యప్పుడు దివాకరుడు నిలచెనా? లేదు యింకను పడమటికే! కడకు అమెరికాకు పడమటి సముద్రతీరమువరకును పోయెను. నాగరికతామార్తాండుడు హిందూదేశమున నుదయించి దేశమును పట్టపగలువలె దీప్తిమంతముగ నొనర్చినాడు. అమెరికా దేశము నెవ్వరును గుర్తింగియుండలేదు. ఇప్పుడమెరికాలో పగటివలె నాగరికత వెల్లివిరియుచుండ హిందూదేశమును దారిద్ర్యము హైన్యస్థితి యను వివిధాంధకారవితతి ప్రవేశించెను. చూచితిరా ఇప్పు డా నాగరికతాదినమణి అల్లదే, శాంత మహాసముద్రమును దాటుచున్నది. జపాను దేశము యీసూర్యకిరణప్రభాతముచే వెలిగి గాంచి ప్రపంచజాతులలో జపానీయులు ప్రాముఖ్యము గాంచిరి. పృథ్వీపాలక నవపరిపాలనము ప్రకృతిశాసనములను మనము నమ్ముచు లేని విజ్ఞాన విభూతిభానుడు తిరిగి తక్రథముతో మరల హిందూదేశమున తిరిగి వెనుకటికంటె రెట్టింపు కాంతితో ప్రకాశింప వలసి యుండెను. హిందూదేశము వెనుకటి చరిత్రమును పరిశీలించుచో హిందూదేశములోని నాగరికతా సమస్తము వంతర వ్యాప్తినిధులు సంపత్తు లెల్ల నను నిలిపినదై. అహో! దివ్యవిజ్ఞానజ్యోతిహిందూ దేశమును గేహము వెట్టు వ్యాపించి యున్నది. ఈవిజ్ఞానజ్యోతి నాదియే యను నీవిజ్ఞానజ్యోతిని బహిర్గతము గావించి విద్దగింపు దాచ్చాటనములు హిందువుల మను మనము తీసివైచితిమి. మన దేశమునందు కిటికీలను ద్వారములను మూసికొని యుంటిమి. ఇతరుల దేశముల వారి విజ్ఞానముదిస్తరించకుండ నుంచునట్లు లేక స్వార్థపరత్వమైనదో మన జ్ఞానాంధకారమునకు గారణ మిది. తెరువకే మానవలయునే భేదబుద్ధిలేక. విశ్వగ్యము దేశమున ప్రవేశించుటకు ధారికము లకు సుపరిస్థితి యుండినది మార్గమున గాదు. మనలో నింకను అద్వైతభావము నిరూఢము కాలేదు. 'సర్వ మని' భావము మనలో నింకను జీర్ణించలేదు. మనలో భిన్నత్వ మేర్పడినది అందుచే దుర్బలుల మైతిమి. పురాతన హైందవజాతి యనాయకులు తమ సంకుచితవారికి స్వార్థపరతతో కూడిన స్వాతంత్ర్యములనే ప్రసాదించిరి గాని, నిస్వార్థతాదిగుణములను కరుపవైరి. అందుముఖ్యముగ తమదినులకు బిడ్డలగు అంత్యవర్ణముల వారియెడమిగుల నుపేక్షాభావమును చూపిరి. పోనీ! అదట్లుండనిండు అట్లు యున్నను సంఘపరిస్థితులు కాలము ననుసరించి మారుచున్నవి. సుఖముగ నిద్రచెందినవారు మరల యుల్లాసముతోడనే మేల్కొనునట్లు హిందూదేశము (హిందూజాతియు) చాలకాలము నిద్ర చెందియు తన నిద్రబద్ధకమును చెదరగొట్టివేసి విశ్వసుబుద్ధితో కాలక్రమమున కాలగతి ననుసరించి వ్యక్తిస్వపరిణామము నొందిన పరిస్థితుల కనుగుణముగనే హిందూమతము హిందూదేశము కూడ తమ సనాతనవిశంఖలైతికమును విడనాడి విశాల హృదయమును పొందగల్గియున్నవి.

భాష్యాభివృద్ధి మార్గసూత్రము ననుసరించి గుణ రూపములలో భేదము చెప్ప రాదు. మన ఆత్మకును హృదయమునకును ఐక్యత యేర్పడ వలసి యున్నది. హైందవవర్ణవ్యవస్థ హైందవజాతీయ పురోభివృద్ధిరే సనాతనార్యులచే కాంక్షింపబడి వివిధవృత్తులరూపక ముగు చక్కని జాతీయకర్మవిభాగము లేర్పడెను. అందువలన ఆత్మకును హృదయమునకు సమీచీనకలిగి మైత్రి సిద్ధించినది. కాని కాలవైపరీత్యముచేత వర్ణవ్యవస్థ హృదయము మరుగుపడి రూపభేదములకై జనులలో పట్టుదలలు హెచ్చి కొంతకాలము జాతీయపురోభివృద్ధి స్తంభించినది. చురుకుగ జాతీయవర్ణవ్యవస్థలు పరిణామము నందుటకు మారుగా విలుప్తము కానారంభించెను. వర్ణవ్యవస్థాహృదయము యేలనో వింత పరిణామము నొందుటచే భిన్నఛాయలుగా మారిపోయెను. జనుల వృత్తులు తారుమారైనవి. ఒకరికి నియతము లైన వృత్తులు పరులచే స్వీకరింపబడెను. అట్లయ్యును పూర్వపు యన్యోన్య వైరుధ్య వర్ణభావములు సుస్థిరములై నిలచినందున ప్రజాహృదయములు భిన్నభిన్నములుగానున్నవి. ఇట్టిశరీరచర్మవర్ణసంబంధములగు దురహంకారములతోడను కులభేదముల పట్టుదలలతోడ మన మున్నంతకాలము పరమాత్మ ఈశ్వరములగు పేరులు రూపములు మతులు మొదలగు బాహ్యాడంబరముల కోలాహలములో విస్మృతిరూపకముగమరుగుపడిపోవును. శ్రుతిస్మృతులు పూర్వాచారములపట్ల యెట్టియభిప్రాయముల వెలిబుచ్చినను విస్పన్నచెప్పినది వేద మన్నట్లు ఆత్మ కనుగొను యత్నములు మనలో నిష్ఫలము.

"వ్యాకరణము భాషకు సమాధి(గోరీ)వంటిది" అని యొకరనిరి. అవును, అందుచే వ్యాకరణము నుద్ధరింప యత్నింపరాదు. అది మార్పు చెందకొందునట్లుంచుము. అందుమూలమున భాష వరించును. అదేచండశాసనములతీరు! చండసనాతనాచారములపక్కి! ఇవియు వీనికి తోడు యితరకర్మకాండమంతయు జాతిని పీల్చి పిప్పిచేయుచున్నవి. ఒకానొక మితివరకే ఆశాసనములు ఆసూత్రములును మన కుపకారకములు. ఎట్లనధాన్యపువిత్తనమును భద్రముగ కాపాడుటకే పైయూకఆచ్ఛాదనము (ఊక) కొంతకాలమైన తర్వాత తొలగింపబడకపోయినచో ఆయాచ్ఛాదనమే పరివిత్తనము మొలకెత్తనీకుండ బంధిఖానా యౌగదా! ఓ జనులారా! ఈ శాసనములు, ఈస్మృతులు మీయుపయోగమునకే మీశాశాసనములకు స్మృతులకే సృజింపబడియుండలేదు. నిరంతరమును శ్రుతులు పల్కుహితములనే ప్రజలకు బోధించి ధన్యులైవుకమ్మ. ఈ స్మృతులలోని ధర్మములను ప్రస్తుతదేశకాలపరిస్థితులను బట్టి మీకు కలుగు యవసరములను బట్టి యుపయోగించుకొనుడు! హిందూదేశపునదులు తాము పారు స్థలములను (Beds) వీడుచున్నవి. మంచుపంక్తులు (Snow lines) మారుచున్నవి. అడవులు కొట్టివేయబడి వానిస్థానే క్షేత్రపర్వ మొనరించు సస్యము లలంకరించుచున్నవి. దేశప్రకృతియు మారుచున్నది. ప్రభుత్వములు మారినవి. భాషలు తారుమారైనవి. దేశస్థుల శరీరఛాయలు మారుచున్నవి. అట్లయ్యును నీవింకనుయీనశ్వరప్రపంచమున ఏనాటివో యగు యాచారములను, సూత్రములను నిలుపజూచెద వేమోయి! అయ్యో! ముందుకు పోవువాడు ఎల్లప్పుడును వెనుకవైపే చూచుచుండవలసిన దుస్థితి కల్గెనేని యెంత విషాదజనకము!! అట్టివాడు అడుగడుగునకు కూలి పడిపోవలసినవాడే యగుచున్నాడు.

జీవితపరిణామము రెండుసూత్రములపై నాధారపడియున్నది! వంశక్రమాగతము (2) నూతనపరిస్థితుల కలవాటుపడు నేర్పు. వంశక్రమాగతసూత్రము, మనుష్యేతరజీవకోటికి ఎక్కువగ వర్తించును. జంతు, వృక్షాదిజీవకోటికిని మానవులకును గల భేదమే మన మానవుడు ఎట్టిపరిస్థితులకైన అలవాటుపడు నేర్పుగలవాడగుటయు విద్యగలవాడగుటయే. ఓ వాయువంగు హిందూసోదరులారా! మార్పునకు కంటకించువారును

యిట్టి పరిస్థితులకైనను యలవాటుపడు నేర్పును గల వారును ఇంగ్లండువారలను లగు విమతములందును, పూర్వాచారముల సందర్భమువలను వితండవాదపు పట్టుదలతోనుండి మానవునికి గల యగ్రస్థానమునుండి పతితులు కాకుందురు

మీరు ఋషుల సాంప్రదాయములు గల జన్మలను కలవారుగా నున్నారు. కాని మీరు వారు నివసించిన యుగమున జీవించుచునుండుటలేదు. ఏమనెదవు! ఆవిధమున జీవించుమంటివా? అవును! ఇంజనులు, రైలుబండ్లు, పొగయోడలు, టెలిగ్రాము మొదలైనవి నీయక్కరలను తీర్చుట నీయందే యున్నవి. ఇట్టి వాని నుపయోగించుకొనకుండ యనుపకెచ్చెడముల ధరించిన వారివలె నీజీవితమును గడపెదవా? నీజీవనసంరంభము 20వ శతాబ్దపు ప్రకృతిశాస్త్రవేత్తలపై సాగింపబడవలసి యుండును. అందుచే నీవు 20వ శతాబ్దపు నాగరకతాపరిస్థితుల కనుకూలముగ జీవనవిధానమును సంస్కరించుకొనవలసినవాడవని యెఱుంగుము. ఈక్రొత్త నాగరకతాప్రతిభయొక్క యాంతరంగమును తెలిసికొని నూతనపరిస్థితుల కనుగుణముగ నుండవలసినవాడవు. అందుల కిష్టపడవేని, పూర్వాచారమే కావలెనందువా, పితృలోకమునకే పోయి నీపూర్వులతో స్థిరనివాస మేర్పరచుకొనుము. ఆలస్యమేల! నాకు తెలియిండు. నాకడసారి వినుము. విద్యయొక్క పరమావధి మన రత్నగర్భ యగు భరతమాత నైశ్వర్యముచే కూర్చుటకు గాను మీరు మీ, వ్యవసాయ, ఖనిజ, వాణిజ్యాదుల సంపదను వృద్ధిపొందింపఁ బ్రయత్నింపుడు.

పరిణామసూత్రము.

[జి. వి. రాఘవరావుగారు బి. ఏ.]

ఖగోళవిచిత్రములు.

ఉషఃకాలమున వివిధవిచిత్రవర్ణ రమణీయమగు ప్రాగ్దిశయందు అతికోమలము లగు నరుణకిరణదీప్తులచే చూడ్కులకు వేడ్కలు సేయుచు సుందరబాలార్కుడుదయించి నిజతేజదివ్య స్వరూపముల చేత మనలనొక్కట నానందాశ్చర్యనిమగ్నమానసులను చేయుచున్నాడు. అంతలో లోక మంతయు బంగారుపూత పూసిన విధమున పచ్చనై యతిమనోహరమై విలసిల్లుచున్నది. మరికొన్ని నిమిషములకు ఆ సువర్ణరూపమును విడచి ప్రశస్తమైన రజితద్రావణమున మునిగి వెలువడినట్లు లోకమంతయు శ్వేతధవళమై మెరయుచున్నది. పిమ్మట వాతని ప్రకాశము క్షణక్షణము వృద్ధిపొంది అపరాహ్ణసమయమున నభోమణి దుర్నిరీక్ష్య తేజోరాశియై క్రాలుచున్నాడు. అవల వాతని తేజము నిమిషనిమిషము క్షీణింప మొదలిడ సాయంసమయమున విచిత్రవర్ణశోభిత మగు పశ్చిమదెసకు మరల నరుణరూపుడై యాతడు మనదృష్టిపథమునకు దవ్వగుచున్నాడు. ఆవెనుక విశాలమై నీలమై మనోహరమై యొప్పు నాకాశ మను రత్నకంబళముపై ప్రకృతిదేవి యప్పుడప్పుడె పైకి దీసి పరచి యలంకరించెడి నవరత్నముల చందమున గొప్ప నక్షత్రములు కొన్ని యుదయించి మెఱయుచు నూటిగ మన నేత్రములను పాఱవ నదెంచుచున్నట్లున్న దివ్యకిరణజాలముచే మన కన్నులకు మోదవించుచుండును. ఈనక్షత్రముల నడుమ తెలుచుగా నుండి ముత్యముల లాగున తళుకుతళుకు మని మెఱయుచు నక్షత్రకోటు లంబరమునందుండి మన కింతింతనరాని యాశ్చర్యము కలిగించుచున్నవి. ఒకప్పుడు సూర్యాస్తమానమైన వెనుకను, వేరొకప్పుడు సూర్యోదయపూర్వమునను ఉదయించి, అసంఖ్యాకములై

మెరయు నక్షత్రములనడుమ చంద్రుడు రాత్రులయందు ఆకాశమున సంచరించుచు మన మానసముల కెంతయో యాహ్లాద మొసంగుచున్నాడు. నక్షత్రములలో కొన్ని యొకప్పు డొకచోటను, మఱియొకప్పుడు మఱియొక చోటను గానవచ్చుచున్నవి. కొన్ని చలన మెఱుగక యెల్లప్పుడు నొక్కచోటనే యుండుచున్నవి. ఒక పదునైదు నిముసము లాకసమువంక దీక్షతో పరీక్షించిన పక్షమున భగ్గున మండుచు నొకటి రెండుల్కలు నేల రాలిపోవుచుండును. ఒకప్పుడు మహాదీర్ఘవాలములతో తోకచుక్క లుదయించి వెలుఁగొందుచు నెల్లర నాశ్చర్యచకితుల జేయుచున్నవి.

ఇట్లనాదిగ నీవిచిత్రప్రకృతిచర్యల జూపుచు వచ్చుచున్న ఖగోళమునుండి మన దృష్టి మరలించి భూగోళము వైపు త్రిప్పి యుత్తరధ్రువము నుండి దక్షిణధ్రువమునకు (From the North pole to the South pole) సంచారము చేయుదము.

భూగోళవిచిత్రములు

ఉత్తరధ్రువప్రాంతములందు మన దేశమునందు వలె సుమారు పండ్రెండుగంటలు పగలును ఆవల పండ్రెండుగంటలు రాత్రియు నుండదు. సుమారాఱు నెలల కాలము సూర్యరశ్మి యన్నది యగపడక యొక్కటే రాత్రికాలముగాను ఆవల సుమారాఱు నెలలు ఎడతెగక యొక్కటే పగలుగాను, వ్యాపించియుండును. అనగా సంవత్సరమున నాఱు నెలలు వరుసగా నొక్కటే పగలు, ఆఱు నెలలు వరుసగా నొక్కటే రాత్రి. విశేషించి సూర్యకిరణము లాప్రాంతమందు లంబముగా వ్యాపింపక యేటవాలుగ బడుచుండుటచేత దివాసమయము నందును శీతోష్ణముల ప్రసరణ మతి స్వల్పముగా నుండును. మిక్కుటముగానున్న శీతలబాధచేత నా ప్రదేశములు హిమతరంగిణి (Glacier) హిమశిల (In Foot) హిమశైలము (Ice Berg) ములాదిగా వివిధరూపములు గల్గిన శాశ్వతహిమనివాసము లగుచున్నవి. ఇట్లు బహు శీతోపేతములై హరితసస్యశ్యామలశూన్యములైన యా ప్రదేశములందును, అచ్చటి కనుగుణములగు రోమవేష భాషాదులతో (Esquimeaux) ఎస్కిమోజాతులగు కుబ్జనరులు తెల్లయెలుగులు సీళ్ మొదలగు తిమితిమింగిల జీవులును నివసించి జీవించుచున్నవి.

ఉత్తరసమశీతోష్ణమండలము

అచ్చటనుండి సమశీతోష్ణ మండలమునకు దిగి పరిశీలించితిమేని మనోహరములగు సంయుక్తమును మహా పర్వతరాజశిలసితములు నైన ప్రదేశ మొండు, దివ్యములగు నదులకును, మనోజ్ఞములగు పచ్చని పైరులకును, మధురఫలయుక్తములైనవృక్షములకును, మేధాసంపత్తి న్యగ్రరూపము గల జను లాదిగ గల జీవకోట్లకు నివాసమై నేత్రపర్వము చేయుచున్నవి.

ఉష్ణమండలము

మన మింకను క్రిందికి బోయితిమేని యుష్ణమండలప్రాంతముల జేరుదుము. ఈమండలము బహుభేదశూన్యము. అధికోష్ణ యుక్తము వర్షాధిక్యము, జలసమృద్ధి గలది. జాతులయందును సంఖ్యయందును గూడ సమశీతోష్ణ మండలమునందు కంటెను నధికములైన యసంఖ్యసంఖ్యలు గల జీవులకు నివాసస్థానమై యలరారుచున్నది. దక్షిణసమశీతోష్ణమండల ముత్తరసమశీతోష్ణ మండలము వంటిదే. దక్షిణప్రదేశము నుత్తరధ్రువదేశమునే బోలియుండును.

పర్వతాదివివరణము

ఇట్లు భూమిపై నొక్కమారు దృష్టి బఱపితిమేని గంభీరస్వరూపములై యొకదానిపైనొకటి యెగయుచు లేచి యాకసము నంటబోవుచున్నవో యనునట్లున్న పర్వతములు, నీలమేఘములవలె సుందరములై వేలకొలది మైళ్లు వ్యాపించి, తరంగము లొకదానిమీదొకటి దాటి లేచి విరిగిపడుచు ఘోషముతో నిరంతరధ్యానము చేయు మహాసముద్రములు, వందలకొలదియు వేలకొలఁ

దిని పైశ్లేషూరము ప్రవహించి యాతురతతో నీసముద్రములం జొచ్చు నదులు, జలసమృద్ధియు సస్యప్రసరణమును గల్గి వ్యాప్తములైన పసరికబయళ్లు, వాపీకూప తటాకమహాసరోవరాదులైన రమ్యజలాశయములు, మహాశాఖాసమేతములైన వృక్షరాజులు అంతవరకు విజృంభింపజాలని తరుగుల్మలతాదులైన యోషధులు, ఇట్టి నేత్రరంజకము లగు పచ్చనిసీమల తఱచుగా ప్రవర్తింపజాలనిమహాసైకతస్థలములగు నెడారులు మొదలగు నవిభౌతికప్రపంచమున మనకు బోధనూపుచు మనల నానందాశ్చర్యనిమగ్నమానసులను జేయుచున్నవి.

జీవబాహుళ్యము

ఇట్టి యీ స్వభావసృష్టివికాసమునందు మహామహోదధి తీరపరిభాగములయందును, అత్యంతగూఢములగు పర్వత గుహలయందును, భూమిగర్భమునందును, మహాసముద్రమధ్యమునందును అపారము లగు నెడారులయందును, జలమునందును, వాయువునందును, ఏకకణదేహులు మొదలు (UnicellularOrganisums) మహాద్వీపమువరకును గల యనుప్త్యేతర జంతుజీవు లద్భుతముల కొలదిని, కుబ్జులగు నెస్కిమోలు ఆటవికులగు నీగ్రోలు, వివిధవర్ణరూపాదులు గల మంగోలియా జాతులవారు మేధాసంపన్నులగు నార్యజాతులవారు లోనగు కోట్ల కొలది మనుజులును నివసించుచున్నారు.

సృష్టిహేతువిచారణము

ఈమహాద్భుతసృష్టిలో నిట్లు కొన్నిభాగములను పరిశీలించిన వెనుక, వివేకమును, యోచనాసామర్థ్యమును గల యేజీవికైనను ఇది యంతయు నెట్లు సంభవమయ్యెనని యొక సందేహము కలుగక పోదు. సృష్టికర్తయొక్క కేవల విలాసమాత్రముచేత నిప్పుడున్నట్లే యాకస్మికముగ నొక్కమా రుద్భవమై యీవిశ్వము నిలచెనా? కొన్ని నియామకముల ననుసరించి యొక పరంపరాక్రమముగా మార్పులను జెందుచు వచ్చివచ్చి యిప్పుడున్న రీతిని నిలచెనా? అని ప్రశ్నము గలుగుచున్నది. క్రైస్తవమతస్థుల యుద్గ్రంథము "బైబిలు" నందు వివరింపబడినట్లు సృష్టికర్త యగు భగవంతుడు సూర్యు డుండవలయు ననుసరికి సూర్యుడును, చంద్రు డనుసరికి చంద్రుడును, నక్షత్రములనుసరికి నక్షత్రములును, భూమి యనుసరికి భూమియు, మనుష్యు లనుసరికి మనుష్యులును, ఈవిశ్వమున బొడసూపిరని నేడు ప్రకృతిశాస్త్రజ్ఞులు దలంప జాలకున్నారు. దురూహ్యమైన యుత్పత్తిప్రకార మెట్లో గలిగినదై యీవిశ్వము సృష్టి యారంభమునుండి నేటివరకు నిప్పుడున్న రీతినే నిల్చియున్న దని గూడ చెప్పుట కవకాశము లేదు. సృష్టిచిత్రముల కనుపిచ్చి యవలోకించితి మేని మనకు ప్రతిచోటను మార్పు లగుపడుచున్నవి. ఆయాప్రదేశములలో గూండ్లు మొదలగునవి కట్టుకొని బ్రతుకు జంతుజాలమును, అట్టి స్థిరనివాసములులేక నిత్యము సంచరించు జంతుజాలమును, వాని యుత్పత్తి, వృద్ధియు నురోగవిశేషములు, పరస్పరపోరాటములు, క్షయమును మన మనుదినము చూచుచునేయున్నాము—అట్టి జంతుజాలమును బ్రోవుచేసి పేర్లిడి వర్గీకరణము చేయుచున్నాము. నానాసాధనసామగ్రిచేత వాని శరీరములు భేదించి చూచి వాని యావయవజాలమును కణసంహతులను (Tissues) శరీరనాలవుల (Cells) ను పరిశోధించుచున్నాము. సజీవనములై యున్నప్పుడు వాని శరీరధర్మము లెట్లు నిర్వర్తింప బడుచుండెనో ఆవర్తముల నారయుచున్నాము. యుగముల వెనుక నీభూమిపై జీవించి నశించిపోయిన ప్రాణుల యస్థిపంజరములను సంపాదించు నిమిత్తము అటవిక ప్రదేశములను భూమిగర్భమునందును, శిలాసంహతుల క్రిందను ఓపికతో పరిశోధనము సల్పుచున్నాము. అండమునుండి విహంగ ముద్భవించుట కనులార చూచుచున్నాము. కాలగతిచే నిరంతరము సృష్టియందంతట మార్పులుగలుగుట గాంచుచున్నాము. వికృతియే ప్రకృతియొక్క ప్రథమసూత్రమై నట్లగుపడుచున్నది.

వైధర్మ్యసూత్రము

నిన్న మున్నట్లు నేడు లేదు. నేడున్నట్లు రేపుండబోదు. నేటి స్థితిగతులు నిన్నటి స్థితిగతులకు ఫలితములు. రేపటి పరిస్థితులు నేటి స్థితిగతులకు ఫలితములు కాగలవు. వర్తమానము గతమునకు పుత్రసంబంధము భవిష్యత్తునకు పితృసంబంధమును గలిగినదై యీ రెంటికి నడుమ నిలచి రెంటిని గలుపుచున్నది. మరియొక్కటి గూడ గమనింపవలయును. నేటి వర్తమానము రేపటికి భూతకాలములో చేరిపోవును. నేటి భవిష్యత్తు రేపటికి వర్తమానము కాగలదు. నేడు మనకు గోచరించి దిగ్భ్రమ మొదవించుచున్న సృష్టివికాసమంతయు వైధర్మ్యసూత్రము Law of variation ననుసరించు విధమున నాదికాలమునుండియు వైకృతుల (Changes) బొందుచు మారుచు రానురాను క్రమముగా వర్ధిల్లుచున్నట్లున్నది. గాని యిటువైనట్లే నిలిచియుండబోదు. భవిష్యత్కాలమున వేరొక రూపమును ధరింపగలదు. వర్తమానపరిణామము భూతకాలపుపరిణామముయొక్క ఫలితము. భవిష్యత్పరిణామములకు హేతువు. ఇట్లు భూతభవిష్యత్తుల నడుమ కార్యకారణసంబంధము గలిగి నిలిచి వర్తమానకాలము ఆ రెంటిని గలుపుచున్నది. ఆకస్మికముగా హఠాత్తుగా సృష్టియందే కార్యమును, ఏ వ్యాపారమును జరుగలేదు. జరుగబోదు. నియామకము పద్ధతి కార్యకారణసంబంధము గలిగియే సమస్తమును జరుగుచున్నది. సృష్టికూడ నిట్లే జరిగినది.

